నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
శనివారం 14 మార్చి 2026


## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి దళిత సంఘాల డిమాండ్




**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** ఇటీవల దళిత జర్నలిస్టు ఉమాపతి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో తిరుపతి అంబేద్కర్ భవన్ అధ్యక్షుడు దుగ్గని జయరాం, నేషనల్ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ కౌన్సిల్ సభ్యులు మించాల ప్రదీప్ కలిసి డి ఎస్పికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, అలాంటి పరిస్థితుల్లో నిజాలు వెలికితీసే జర్నలిస్టులపై దాడులు జరగడం తీవ్రంగా ఖండనీయమని పేర్కొన్నారు. భూకబ్జాలు, అవినీతి అంశాలపై వార్తలు రాసినందుకే దళిత జర్నలిస్టు ఉమాపతిపై కొందరు వ్యక్తులు దాడి చేయడం దారుణమని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు. దళిత జర్నలిస్టుపై దాడి చేయడం సామాజికంగా కూడా తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు. ఘటనలో పాలుపంచుకున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు బీఎస్పీ పార్టీ ప్రభాకర్, మించల రాము, న్యాయవాదులు శశి,వెంకటేష్ పాల్గొన్నారు.







5 లో

## వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి


డా.స్వాతి సింధురా


డా.రాజేశ్వరి

ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ముదరడం చేత పలువురు ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యశాఖ వైద్య అధికారిణిలు స్వాతి సింధూర, రాజేశ్వరి లు తెలిపారు. వేసవిలో ఎండలు ముదురుతుండడం చేత వడ దెబ్బకు గురై సంభవించే మరణాలను అరికట్టడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## కోటలో.. తెల్లవారకనే మద్యం విక్రయాలు

- బాటిల్ పై 50 రూపాయలు అదనంగా వసూలు
- సమయపాలన పాటించని నిర్వాహకులు
- మండలంలో విచ్చలవిడిగా బెల్టు దుకాణాలు




**కోట మేజర్ న్యూస్** కోటలో మద్యం షాపు నిర్వాహకులు సమయపాలన పాటించకుండా మద్యం షాపు పక్కన ఉన్న రూమ్ పర్మిట్ గదిలో మద్యం డంపు చేసుకుని విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ వైఫల్యం వల్ల ఇటువంటి అమ్మకాలు జోరందుకుంటున్నాయి. మరి ఇటువంటి వాటిపై పోలీస్ శాఖ అనేకమార్లు హెచ్చరికలు జారీ చేస్తున్న వారి తీరు మారటం లేదు. తెల్ల వారకముందే రూమ్ పర్మిట్ గదిలో మద్య విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ నిబంధన మేరకు ఉదయం పదిగంటల తర్వాత మద్యం షాపు ఓపెన్ చేయాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా షాప్ పక్క గదిలో మద్యం డంపు చేసుకుని మద్యం విక్రయిస్తున్నారు. రాత్రిపూట ఫుల్లుగా మద్యం సేవించిన వారు కొందరు హ్యాంగోవర్ ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటి వారిని అవకాశంగా తీసుకొని అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. బహిరంగంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండలంలో చాలా గ్రామాల్లో జోరుగా బెల్ట్ షాపులు సాగుతున్నాయి. 24 గంటలు మద్యం అందుబాటులో ఉంటుందని ప్రజలు ఆలోచిస్తున్నారు.

## ఘనంగా మహా కవయిత్రి మొల్ల జయంతి



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తెలుగు సాహిత్యంలో తొలి ప్రముఖ కవయిత్రులలో ఒకరైన మహాకవయిత్రి మొల్ల జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కలెక్టరేట్ లోని

మిగతా 2లో..

## బ్యాంకర్లు విద్యా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

వివరాలు 5లో

### అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్‌తో

## రైతులకు భారీ ఊరట



5 లో

జిల్లాలో 2,05,753 మంది రైతులకు సుమారు రూ.400 కోట్ల జమ

రైతుల సంక్షేమమే లక్ష్యం- ఎమ్మెల్యే గురజాల

## జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా మహా కవయిత్రి మొల్ల జయంతి

మొదటిపేజీ తరువాయి



సమావేశం మందిరం లో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ.. మహాకవయిత్రి మొల్ల తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమె రచించిన మొల్ల రామాయణం సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే భాషలో ఉండటం వల్ల తెలుగు సాహిత్యంలో ప్రత్యేక స్థానం సంపాదించిందన్నారు. మహిళలు విద్య, సాహిత్య రంగాల్లో ముందుకు రావడానికి మొల్ల ఆదర్శంగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కుమార్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని మొల్లకు ఘనంగా నివాళులు అర్పించారు.

# ముంబై ఎగ్జిబిషన్‌లో ‘కూల్ సిటీ’ గా మెరిసిన శ్రీసిటీ







**సత్యవేడు, మేజర్ న్యూస్:** ముంబైలో ఈ నెల 12-14 తేదీల మధ్య జరుగుతున్న ‘ూజ=జుశ ఇండియా 2026’ ఎగ్జిబిషన్‌లో ‘కూల్ సిటీ’గా శ్రీసిటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీసిటీలోని పలు ప్రముఖ ఏసీ కంపెనీలు, ఇతర అనుబంధ పరిశ్రమలు ఈ ప్రదర్శనలో పాల్గొని తయారీ కేంద్రంగా శ్రీసిటీ ప్రాధాన్యతను చాటాయి. దక్షిణ ఆసియాలో రంగానికి సంబంధించిన ప్రముఖ ఎగ్జిబిషన్ గా గుర్తింపు పొందిన ‘ూజ=జుశ ఇండియా 2026’ ను సంస్థ నిర్వహిస్తోంది. ప్రపంచవ్యాప్త తయారీ సంస్థలు, ఆవిష్కర్తలు, విధాన రూపకర్తలు, పరిశ్రమ ప్రముఖులు తమ అత్యాధునిక సాంకేతికతలు, పర్యావరణహిత పరిష్కారాలు, భవిష్యత్తు వ్యవస్థ మార్పులను పరిచయం చేయడానికి ఇదొక మంచి వేదికగా నిలుస్తుంది. దీనిపై శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి స్పందిస్తూ, శ్రీసిటీలోని పారిశ్రామిక అనుకూల వాతావరణ ప్రదర్శనతో పాటు పరిశ్రమల మధ్య భాగస్వామ్యాన్ని బలో పేతం చేయడానికి ఈ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ప్రస్తుతం భారతదేశంలో తయారయ్యే ఎయిర్‌కండిషనర్లలో దాదాపు 40 శాతం శ్రీసిటీలోనే తయారవు తున్నాయని ఆయన తెలిపారు. కంపెనీల విస్తరణలతో ఈ వాటా 2027 నాటికి 60 శాతానికి, 2028 నాటికి 70 శాతానికి పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. శ్రీసిటీలో ప్రస్తుతం డైకిన్, ఎల్జి, హావెల్స్, బ్లూస్టార్, అంబర్, హైసెన్స్, థెర్మాక్స్, క్యారియర్ వంటి ప్రముఖ సంస్థలతో పాటు నైడెక్, పానాసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, అదెలా ఎలక్ట్రానిక్స్ సహా మొత్తం 32 విడిభాగాల సరఫరా కంపెనీలు ఏర్పాటై, దేశంలో అతిపెద్ద ఏసీ ల తయారీ హబ్ గా మారుతోందని మరోసారి ఈ ఎగ్జిబిషన్ ద్వారా రుజువైంది.

# పది విద్యార్థులకు విద్యా సామాగ్రి వితరణ



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** యర్రావారిపాలెం మండలంలో 10 వ తరగతి విద్యార్థులకు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదేశాలతో విద్యా సామాగ్రి ప్యాడ్, పెన్నులు పంపిణీ చేసినట్లు చిత్తూరు పార్లమెంట్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిన్నపరెడ్డి, టీడీపీ కో క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమ నాయుడు తెలిపారు. మండల క్లస్టర్ ఇంచార్జ్ బాలకృష్ణమ నాయుడు మోడల్ స్కూల్ లో మాట్లాడుతూ మండలంలో మొదటిస్థానం వచ్చిన వారికి, రూ.10 వేలు రెండవ స్థానం వచ్చిన వారికి రూ.7 వేల రూపాయలు, మూడవ స్థానం వచ్చిన విద్యార్థులకు రూ.5 వేలు ఎమ్మెల్యే చేతులమీదుగా అందించడం జరుగుతుందని తెలియజేసారు. కావున అందరు పోటీపడి చదివి మండల స్థాయిలో, జిల్లా స్థాయి లో మొదటి స్థానం నిలిచేందుకు కష్టపడి చదవాలన్నారు. కాస్తూరిబా గురుకుల పాఠశాల లో కోటకాడపల్లి సర్వేయర్ షణ్ముఖప్రియా మాట్లాడుతూ బాలికలు మండలంలో కాదు జిల్లా లో మొదటి స్థానం కాస్తూరిబా పాఠశాల రావాలని అన్నారు. పరిక్షల కు వెళ్ళేటప్పుడు ఒత్తిడి లేకుండా వెళ్లి పరీక్ష లు రాయాలని తెలిపారు. నెరబైలు పాఠశాలలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దేశి రెడ్డి రఘునాథ మాట్లాడుతూ పిల్లలు పోటీపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఉదయమాణిక్యం పాఠశాల లో మహిళా అధ్యక్షురాలు లక్ష్మీదేవి మాట్లాడుతూ.. మండలం లో మొదటి స్థానం రావడానికి పోటీ పడి చదివి పరీక్ష రాయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటకాడపల్లి పాఠశాల లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మధులత, హార్టికల్చర్ అసిస్టెంట్ స్వప్న మాట్లాడుతూ మనం చదివేటప్పుడే ఒక లక్ష్యం ఎంచుకుని చదవాలని,కష్టపడకుండా ఇష్టపడి చదవాలని తెలిపారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పిల్లలును చంద్రగిరి ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, మదనమోహన్ పాల్గొన్నారు.



## ముగిసిన డిజిటల్ మార్కెటింగ్‌పై శిక్షణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ కమ్యూనికేషన్, జర్నలిజం విభాగం విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ పై ఐదు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి చెన్నైకి చెందిన ఈజ్ నార్ స్టూడియోస్ నిపుణులు రంజిత్ భువనేశ్వర్, శ్రీమాధ్యురాజ్ లు హాజరై వర్క్ షాప్‌లో డిజిటల్ మార్కెటింగ్ ప్రాధాన్యం, సోషల్ మీడియా మార్కెటింగ్, కంటెంట్ క్రియేషన్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, ఆన్ లైన్ బ్రాండింగ్, డిజిటల్ కాంపెయిన్‌ల రూపకల్పన వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించారు. ఆధునిక డిజిటల్ మీడియా రంగంలో ఉద్యోగావకాశాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవాన్ని కల్పించడం ముఖ్య ఉద్దేశం అని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ మార్కెటింగ్ కార్యకలాపాలను కూడా నిర్వహించడం విశ్లేషించడం వంటి విషయాలను కూలంకుషంగా చర్చించారు. ముగింపు శిక్షణ కార్యక్రమంలో సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ప్రొ.సి.వాణి హాజరై పాల్గొన్న విద్యార్థినులకు సర్టిఫికెట్లను అందజేశారు. విభాగపు అధిపతి ప్రొ.టి.త్రిపురసుందరి పాల్గొన్నారు.



## నేడు శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో
# శ్రీనివాస కళ్యాణ మహోత్సవం
### - టీటీడీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుక



**చిన్నగొట్టిగలు, మేజర్‌న్యూస్:** నేడు సాయంత్రం 5 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శ్రీనివాస కళ్యాణ మహో త్సవం చిన్నగొట్టిగల్లు మండలం, రంగన్నరగడ్డ గ్రామ పంచాయతీ, శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు సాయంత్రం 5 గంటలకు శ్రీ కొల్లాపురి అమ్మవారి దేవాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీనివాస కళ్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. వేద మంత్రోచ్చారణల మధ్య ఈ కళ్యాణోత్సవం ఘనంగా జరగనుందని తెలిపారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకుని భక్తులు అందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి స్వామి దివ్య ఆశీస్సులు పొందాలని కోరారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సామాజిక నియంత్రణపై నిఘా సంస్థల పాత్ర కీలకం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** కృత్రిమ మేధస్సు అభివృద్ధి చెందుతున్న క్రమంలో శాంతి భద్రతలు, సామాజిక అంశాల నియంత్రణపై నిఘా సంస్థల పాత్ర కీలకంగా మారనుందని వీసీ టాటా నర్సింగరావు పేర్కొన్నారు. ఎస్వీయూ రాజనీతి శాస్త్రం, ప్రభుత్వ పాలనా శాస్త్ర విభాగం పూర్వ విద్యార్థుల సహకారంతో శుక్రవారం వర్సిటీ సెనెట్ హాల్లో చట్టబద్ధ నిఘా రాజకీయ పరిణామాలు: ఒక విమర్శాత్మక దృక్పథం అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విశ్వవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాల దృష్ట్యా భారతదేశం నిర్ణయాత్మక పాత్ర పోషించవలసిన ఆవశ్యకత వున్నదని అభిప్రాయపడ్డారు. శాస్త్ర సాంకేతిక యుగంలో నిఘా సంస్థల ప్రాబల్యం గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. అనంతరం విభాగధిపతి ఆచార్య బీవీ మురళీధర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్లో నిఘా చర్యలు చట్టపరమైన విధానాల ద్వారా అమలవుతాయని తెలిపారు. చట్టబద్ధ నిఘా ప్రధాన ఉద్దేశ్యం జాతీయ భద్రతను కాపాడటం, నేరాలను నిరోధించడం, ప్రజా శాంతిని పరిరక్షించడమన్నారు. కొన్ని సందర్భాల్లో పౌరుల వ్యక్తిగత గోప్యత, మౌలిక హక్కులకు ముప్పుగా పరిణమించే అవకాశమున్నదన్నారు. అనంతరం సదస్సుకు హాజరైన జార్ఖండ్ రాష్ట్ర మానవ వనరుల విభాగ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ క్రాంతి కుమార్ గడిదేసి మాట్లాడుతూ నిఘా వ్యవస్థల ద్వారా సమాజంలో క్రమశిక్షణ అలవడుతోందన్నారు. ప్రధానంగా కృత్రిమ మేధస్సు పోలీసు వ్యవస్థపై ఎంతగానో ప్రభావం చూపుతోందని, పోలీసింగ్ డేటా ఆధారిత అంశాలపై ఆధారపడుతోందన్నారు. ఈ సదస్సులో డాక్టర్ సాంబ మూర్తి, కో కన్వీనర్లు డాక్టర్ ఐఎస్ కిషోర్, పి సాయికుమారి, డాక్టర్ సీఎల్ చెన్నారెడ్డి, అకడమిక్ కన్సల్ టెంట్లు, డా. పి. సుబ్రమణ్యం,డా.కె.మల్లి ఖార్జున, డా.శ్రావణ్ కుమార్, అధ్యాపకులు ఎం.భారతి, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేటి బాలలే భావి భారత పౌరులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** నేటి బాలలే భావి భారత పౌరులని ఎస్వియూ విసి టాటా నర్సింగరావు అన్నారు. భారతీయ విద్యా భవన్ శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయలో యూకేజీ స్నాతకోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి నర్సింగరావు ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు అద్భుతమైన గ్రహణ శక్తి ఉంటుందని, వారి నైపుణ్య ప్రదర్శన ప్రశంసించదగినదని తెలియజేశారు. అనంతరం సంచాలకులు కోశాధికారి డాక్టర్ నడుంపల్లి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ భారతీయ విద్యా భవన్ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నదని, విద్యార్థికి జీవితంలో పాఠశాల విద్య పునాది వంటిదన్నారు. మంచి అలవాట్లను పెంపొందించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథులచే యుకేజీ విద్యార్థులకు పట్టాలను అందజేశారు. పాఠశాల యాజమాన్యం ఆచార్య నర్సింగారావును దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. ప్రిన్సిపల్ డి.పద్మజ, పాఠశాల కమిటీ సభ్యులు, వైస్ ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతరను విజయవంతం చేసినవారికి కృతజ్ఞతలు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని తూర్పు కనుపూరు గ్రామంలో వెలసిన ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానములో ఈనెల 10వ తేదీ నుండి 13 వరకు జరిగిన జాతర అశేష జనసందోహం నడుమ ఘనంగా ముగిసింది. ఈ జాతరకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, స్థానిక శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్, పెంచలకోన దేవస్థాన మాజీ చైర్మన్ తానంకి నానాజీ, గ్రామస్థులు, దేవస్థాన ట్రస్టుబోర్డు చైర్మెన్ చిల్లకూరు దశరథ రామిరెడ్డి, మిగిలిన ధర్మకర్తల మండలి సభ్యులు సిబ్బంది సహకారముతో, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ జె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర ముగిసింది. ఈ జాతర విజయవంతం అగుటకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ జాతర సందర్భంగా టిక్కెట్లు అమ్మకం ద్వారా రూ.15,25,990, ముత్యాలమ్మ హుండీలు రూ.24,09,290, పోలేరమ్మ హుండీలు రూ.6,20,167, 149 దున్నపోతుల వేలం ద్వారా రూ.12,93,000 మొత్తం రూ.58,48,447 ఆదాయం వచ్చిందన్నారు.



## రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల

### ఈ ఏడాది రూ.37.97 కోట్లు జమ చేసాం... ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

**నగిరి, మేజర్‌న్యూస్:** అన్నదాత సుఖీభవ కిసాన్3వ విడతలో భాగంగా నగరి నియోజకవర్గంలోని 20063 మంది రైతులకు రూ.11.27 కోట్లు చెక్కును నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ నగరిలో విడుదలచేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా దేశంలో ఎక్కడ లేనివిధంగా అన్నదాత సుఖీభవ కింద ప్రతీ రైతుకు ఏడాదికి రూ.20వేలు ఇచ్చి రైతుపక్షపాతి ప్రభుత్వమని నిరూపించుకుంటున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 మంది రైతులకు చెల్లిస్తే, మన నగరి నియోజకవర్గంలో 3 విడతల్లో ఈ ఏడాది 20,063 మంది రైతులకు రూ.37.97కోట్లు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.53,752.12కోట్లు కేటాయించామన్నారు.



## శ్రీభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని షిరిడి సాయిబాబా మందిరంలో ఈ నెల 19వ తేదిన శ్రీ భారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కె.కోటేశ్వరరావు తెలిపారు. కోటలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, కుటుంబవ్యవస్థ, యొక్క విలువలు, విశిష్టతల గురించి. సమాజహితాన్ని దృష్టిలో పెట్టుకుని భావితరాలను తీర్చిదిద్దుకొన డానికి మనం ఎంచుకునే మంచి మార్గంలో అభివృద్ధితో విజయం సాధించాలని శ్రీ భారత్ ట్రస్ట్ కోరుకుంటుందన్నారు. సమాజ సేవా సంకల్పంతో సేవా భావం మూల సూత్రంగా చేసుకుని శ్రీభారత్ ట్రస్ట్ ముందుకు నడుస్తుందని కోటేశ్వరరావు వివరించారు. తీయని తెలుగు వెలుగులు ప్రతి కుటుంబంలో వెల్లి విరియాలని కమలా నంద భారతి స్వామిజీ ఆశీస్సులు అందరికీ అందించాలన్న ఆలోచనతోనే ఉగాది ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.



## ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న శ్రీపతిబాబు

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, తూర్పు కనుపూరు గ్రామంలో వెలసియున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతర చివరి రోజు సందర్భంగా ఎస్సీ కమిషన్ రాష్ట్ర సభ్యులు డా.శ్రీపతిబాబు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి దేవస్థాన చైర్మన్ దశరథ రామిరెడ్డి, ఈఓ నవీన్‌కుమార్ ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోదండ రామ స్వామి దేవస్థాన చైర్మన్ కోటా సతీష్ యాదవ్, పాలకమండలి సభ్యులు అన్నం మునిశేఖర్ గౌడ్, మేకల కుమార్, ఒబ్బాయి శివకుమార్, వినయ్‌కుమార్ రెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.



## మొల్ల రామాయణం పూజ్యనీయ గ్రంథం

**నగిరి, మేజర్‌న్యూస్:** తొలి తెలుగు కవయిత్రిగా పేరుగాంచిన మొల్ల రాసిన రామాయణం తెలుగు వారికి పూజ్యనీయ గ్రంథమని డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు. తెలుగులో రామాయణ గ్రంథం రాసిన మొల్ల జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో తెలుగు శాఖ ఆధ్వర్యంలో మొల్ల జయంతి వేడుకలు జరిగాయి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ 16వ శతాబ్దానికి చెందిన మొల్ల రామాయణాన్ని చాలా సరళంగా, అందంగా, ప్రజలభాషకు దగ్గరగా రచించిందని తెలిపారు. తెలుగు సాహిత్యానికి మొల్ల చేసిన కృషికి గుర్తింపుగా భారత ప్రభుత్వం 2017లో మొల్ల చిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసిందని డాక్టర్ మన్యం నరసింహులు అన్నారు.. పండిత పామరభేదం లేకుండా సామాన్య ప్రజలకు అర్థమయ్యేలా రామాయణాన్ని రాసిన మొల్ల తెలుగు ప్రజలకు పూజ్యనీయురాలని, మొల్ల జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి కళాశాల తెలుగు శాఖ ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పూజారి వెంకటేశన్, డాక్టర్ వి.వాసవి, డాక్టర్ జి.గంగయ్య, డాక్టర్ మురళీమోహన్ రెడ్డి, నాగరాజ, లక్ష్మి, జ్యోతి తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు

### చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు గోపాల్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ నియోజక వర్గంలో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే చిత్తూరు వైకాపా ఇన్చార్జి విజయానంద రెడ్డి ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని చిత్తూరు నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు గోపాల్ తెలిపారు. శుక్రవారం నగరంలోని ఎమ్మెల్యే ప్రజా దర్బార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గోపాల్ మాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గంలో గత 40 సంవత్స రాల కాలంలో జరగని అభివృద్ధి ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో జరుగుతున్నదని, ఉదాహరణకు కట్టమంచి సాంబయ్య కండిగ రోడ్డు, పివికేఎన్ కళాశాల సమీపం నుంచి రైల్వే గేటు వరకు విస్తారమైన రహదారిని ఏర్పాటు చేశారని, నగరంలోని 50 డివిజన్లో తో పాటు, గుడిపాల, చిత్తూరురూరల్ మండలంలోని అనేక ప్రాంతాలలో మంచినీటి సదుపాయంతో పాటు అనేక సదుపాయాలను కల్పించారని, ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను అర్జీల ద్వారా స్వీకరిస్తూ, సంబంధిత అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నారని, నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని అంటున్న చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ విజయానంద రెడ్డికి తమతో పాటు వస్తే నియోజక వర్గంలో చేసిన అభివృద్ధిని చూపెడతామని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఇలాంటి కల్లబొల్లి మాటలను మాట్లాడుతున్నారని, నియోజకవర్గ ప్రజలు అంతా గమనిస్తున్నారని, ప్రజలను మభ్యపెట్టాలని వైకాపా నాయకులు చేస్తున్న మాటలలో వాస్తవం లేదన్నారు.



## అలరించిన పాఠశాల వార్షికోత్సవం

**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతలయల్లాగరం ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవము, పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈపూజా కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయ అధ్యక్షతన జరిగింది. ముందుగా తన సందేశంలో పదవతరగతి విద్యార్థులకు మంచి మార్కులు మాత్రమే కాదు.మంచి నడవడిక కూడా అలవడాలి. మీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గర్వపడేలా మీరు ఉన్నత దశకు చేరుకోవాలి అని ఆదర్శ వంతమైన దేశ పౌరులుగాఎదగాలని కోరారు. అతిథులు తమ సందేశంలో పిల్లల భవితకై మన ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని వాటిని ప్రతి విద్యార్థి, వారి తల్లి దండ్రులు సద్వినియోగం చేసుకొని బంగారు భవితకు బాటలు వేయాలని కోరారు. మరి కొందరు తమ తమ సందేశాలను పిల్లలకు తెలియజేసారు. అనంతరం పిల్లలుచే సాంస్కృ తిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, గజేంద్ర, మధుసూదన్ రెడ్డి, ఇర్ఫాన్, భారతి, సాలమ్మ, ఉషారాణి, శివరాజన్. కొఠారి వెంకట రత్నం, జీవీ రమణ, జనార్దన్ రెడ్డి. ప్రవీణ్ కుమార్ రెడ్డి, రమేష్ సిఆర్‌పి.విద్యా కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ద్విచక్ర అదుపుతప్పి కర్ణాటక రిటైర్డ్ ఎస్సై మృతి

**వి.కోట మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలో సాయిబాబా గుడి సమీపాన హంద్రీనీవా కాలువ దగ్గర ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలువలోకి దూసుకో వెళ్ళింది. కర్ణాటక రాష్ట్రముకు కు చెందిన రిటైర్డ్ ఎస్సైగా శ్రీనివాసులుగా 65 సం గుర్తించారు. ఉదయం పొలం పనుల నిమిత్తం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ సంఘటన జరిగింది.అప్పటికే స్థానికులు కాపాడడానికి వెళ్ళగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు.ద్విచక్ర వాహనాల్లో వెళ్లే వాహనదారులు ఇటు వంటి సంఘటనలు జరగకుండా తప్పకుండా హెల్మెట్ ధరించాలి హెల్మెట్ ధరించి ఉంటే ఇటువంటి ప్రాణాపాయం నుండి బయటపడే వాళ్ళని సిఐ సోమ శేఖర్ రెడ్డి తెలియజేశారు.




## కాణిపాకం గ్రామ పంచాయితీ కార్యాలయము

జి.ఓ నెం. 13/2026 **బహిరంగ వేలము ప్రకటన** తేది: 13-03-2026

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఐరాల మండలం, కాణిపాకం గ్రామ పంచాయితి మరియు కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానమునకు సంబంధించిన స్థలముల యందు నిలపబడిన వాహనముల నుండి పార్కింగ్ ఫీజు వసూలు వేలము 01-04-2026 నుండి 31-03-2027 వరకు రుసుములు వసూలు చేసుకొను గుత్త హక్కును పొందుటకు గాను కాణిపాకం గ్రామ పంచాయితీ కార్యాలయము నందు 23/03/2026వ తేది ఉదయం 10:00 గంటల నుండి 11:00 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. తదుపరి 11:00 గంటల నుండి కాణిపాకం గ్రామ పంచాయితీ కార్యాలయము నందు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు సీల్డు టెండరు నందు మరియు బహిరంగ వేలము నందు హెచ్చుపాట ఏదైతే దానినే పరిగణలోనికి తీసుకొనబడును. వేలములో పాల్గొనదలచిన వారు మరియు సీల్డు టెండరు దాఖలు చేయువారు రూ.20,00,000/-లు డిపాజిట్లు మరియు రూ.5,00,000/-లు మదింపు ధృవపత్రమును, మదింపు ధృవపత్రము లేనివారు రూ.25,00,000/-లు డిపాజిట్ చెల్లించవలయును. డిపాజిట్లు పంచాయితి కార్యదర్శి, కాణిపాకం వారి పేరు మీద జాతీయ బ్యాంకులు నుండి డిమాండు డ్రాఫ్టు తీసుకుని, కాణిపాకం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి నందు చెల్లుబాటు అయ్యే విధంగా వేలమునకు ముందుగా అందజేయవలయును. వేలములో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయితీకి ఎటువంటి బకాయిలు ఉండరాదు. వేలములు ఖాయ పరచుట గ్రామ పంచాయితి వారి ఆమోదమునకు లోబడి యుండును. హెచ్చుపాటదారుడు వేలము ముగిసిన ఏడు రోజులలోపుగా డిపాజిట్ పోను మిగిలిన మొత్తమును డిమాండు డ్రాఫ్టు, చలాన రూపములో పంచాయితీ ఖాతాకు చెల్లించవలయును. పార్కింగ్ ఫీసు వసూలు రేట్లు, పార్కింగ్ స్థలముల వివరములు షరతులు మరియు ఇతర విషయములు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవచ్చు. ఏ కారణములు తెలుపకనే వేలమును రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారము కలదు.

గమనిక:- 1. సీల్డు టెండరు షెడ్యూలు ఖరీదు రూ.1000/- . 2. సీల్డు టెండరు కొరకు దరఖాస్తు స్వీకరణ తేది మరియు సమయము 16/03/2026 ఉదయం 10:00 గంటల నుండి సాయత్రం 5:00 గంటల వరకు, 3. టెండరు షెడ్యూలు పొందు తేది మరియు సమయం 18/03/2026 మరియు 21/03/2026 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు, 4. టెండరు షెడ్యూలు బాక్సు నందు దాఖలు చేయు తేది మరియు సమయం 23/03/2026 ఉదయం 10:00 గంబటల నుండి 11:00 గంటల వరకు

**శ్రీ జి. రవి కుమార్**
డివిజనల్ పంచాయితీ అధికారి, చిత్తూరు.

**శ్రీ JLR వరప్రసాద్**
డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారి
ఐరాల మండలం, చిత్తూరు జిల్లా.

**శ్రీ కె.యస్. శాంతి సాగర్ రెడ్డి**
సర్పంచ్, కాణిపాకం గ్రామ పంచాయితీ,
ఐరాల మండలం, చిత్తూరు జిల్లా.

**శ్రీమతి ఆర్.ప్రమీల**
పంచాయితీ అభివృద్ధి అధికారి, గ్రామ పంచాయితీ,
కాణిపాకం,ఐరాల మం॥, చిత్తూరు జిల్లా.

**శ్రీ వి.సురేంద్ర బాబు**
@ మని నాయుడు
ఛైర్మన్, స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక
స్వామి దేవస్థానం, కాణిపాకం, ఐరాల (మం),
చిత్తూరు జిల్లా.

**శ్రీ పెంచల కిశోర్**
కార్య నిర్వహణ అధికారి మరియు
డిప్యూటీ కలెక్టర్
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

# వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ స్వాతి సింధూర, డాక్టర్. రాజేశ్వరి**

**ఐరాల, మేజర్‌న్యూస్** ప్రస్తుత వేసవి కాలంలో ఎండలు ముదరడం చేత పలువురు ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండీ తగు జాగ్రతులు తీసు కోవాలని కాణిపాకం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యశాఖ వైద్య అధికారిణిలు స్వాతి సింధూర, రాజేశ్వరి లు తెలిపారు. వారు మాట్లాడుతూ వేసవి లో ఎండలు ముదురు తుండడం చేత వడ దెబ్బకు గురై సంభవించే మరణా లను అరికట్టడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలు తీవ్రత వలన శరీర ఉష్ణోగ్రత కూడా పెరిగి (104.9ఎఫ్) మెదడు మీద ప్రభావం సూపే అవకాశం ఉందన్నారు. దీని వలన మెదడులోని ఉష్ణోగ్రత నివారించే కేంద్రం (హైపో థలా మస్)దెబ్బతిని గురి అవుతారు. దీనినే "హీట్ స్ట్రోక్" లేదా సన్ స్ట్రోక్ అంటారన్నారు. ఈప్రమాదకరం ప్రాణాంతకారం అన్నారు.



డాక్టర్ స్వాతి సింధురా

**వడదెబ్బ తగలాడానికి గల ముఖ్య కారణాలు:-** వడదెబ్బ తగలాడానికి రెండు కారణాలు ఉన్నాయి. అందులో శరీరంలో వేడి ఉత్పత్తి కావడం, శరీరంలో ఉష్ణాన్ని కోల్పోవడం

**వడదెబ్బ వలన శరీరంలో కలిగే మార్పులు**

వాతావరణపు వేడికి శరీరం ఎక్కువసేపు గురికావడం వలన సమట బట్టి శరీరంలోని లవణాలు (సోడియం క్లోరైడ్) తగ్గిపోవడం లేదాశరీరంలో నీటిఉత్పత్తి తగ్గి పోవ డం వంటి వి సంభవిస్తుందన్నారు. అలాగే అధిక ఉష్ణోగ్రత ఉన్న ప్రదేశాలలో ఎక్కువ శ్రమతో కూడిన పని చేస్తున్నప్పుడు ప్రతి గంటకు మూడు లేక నాలుగు లీటర్ల నీటిని చెమట రూపంలో మనశరీరంలో కోల్పోతుందన్నారు.

**వడదెబ్బకు వీరు ఎక్కువగురవుతారు**

65 సంవత్సరాలు వయస్సు పైపడినవారు, గర్భిణీలు, పాలు ఇచ్చే తల్లులు, పసిపిల్లలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు. ఉదాహరణకు: గుండె జబ్బు అధిక రక్తపోటు ఉన్నవారు.

**వడదెబ్బ లక్షణాలు:-** విపరీతమైన తలనొప్పి, తల తిరగడం, తీవ్రంగా జ్వరం కలిగి ఉండటం, మగతనిద్ర లేదా కలవరింతలు, ఫీట్స్ లేదా పాక్షికంగా అపస్మారక స్థితి తదితర లక్షణాలు కలిగి ఉంటాయన్నారు.




**వడదెబ్బకు తగలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలు**

గొడుగు వాడటం, తెలుపు రంగు గల పలచటీ చేనేత వస్త్రాలనురలను ధరించడం, తలకు టోపి లేదా రుమానులు వాడడం, వేడి గాలులు తగలకుండా చూసు కోవడం, ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలం లో ఆరుబయట అధిక శారీరక శ్రమతో కూడిన పని చేయకుండా ఉండటం, శీతల పానీయాలు మంచుముక్కలు తీసుకొంటే గొంతు కు సబందించిన అనారోగ్యం ఏర్పడుతుంది కాబట్టి తీసుకోకుండా ఉండడం, ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాసు నీరు తాగి వెళ్లడం మంచిది, మంచి నీరు ఎక్కువసార్లు తాగడం, తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగటి వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడితే సమీపంలో ఉన్న వైద్యాధి కారిని సంప్రదించి ప్రాథమిక చికిత్స చేసుకోవడం మంచిదన్నారు. ఎండలో తిరిగే సమయంలో చల్లని నిమ్మ రసం, కొబ్బరినీరు, చల్లని మంచినీరు తీసుకోవాలన్నారు.



డాక్టర్ రాజేశ్వరి

**వడదెబ్బకు ప్రథమ చికిత్స:-** వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగలప్రదేశానికి తరలించాలన్నారు. ఐస్ గడ్డలో ముంచిన తడి గుడ్డతో శరీరాన్ని తుడవాలి, శరీరం ఉష్ణో గ్రత సాధారణ స్థాయి వరకు అలాగే చేస్తుండాలి. ఫ్యాను గాలి, చల్లని గాలి తగిలా ఉండాలి. ఉప్పు కలిగిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిగిన గ్లూ గోజు ద్రావణం లేదా ఓవరల్ రీహైడ్రేషన్ ద్రావణము (ఓఆర్ఎస్) తాగించవచ్చు అన్నారు. వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి మంచి నీరు తాగించకూడదు. వీలైనంత త్వరగా అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమ్మితం తరలించాలన్నారు. కాబట్టి వేసవి కాలంలో ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని డాక్టర్ స్వాతి సింధురా, డాక్టర్ రాజేశ్వరిలు కోరారు.

## రైతులకు ఉగాది కానుక.. అన్నదాత సుఖీభవ నిధులు జమ

**శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ, పీఎంకిసాన్ మూడవ విడత నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాశ్ రెడ్డి, పాల్గొని నమూనా చెక్కు లను రైతులకు అందజేసి పథకాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముందుగా ఊరందూరు గ్రామంలోని పొలాల వద్దకు వెళ్లి రైతన్నల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో రైతన్నలకు సంక్షేమపథకాలు తమకు ఉపయోగదారకంగా ప్రభుత్వం అందిస్తుందంటూ రైతన్నలు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ద్వారా మూడో విడతగా శ్రీకాళహస్తి మండలంలో 27,848 మందికి రైతులకు పథకాన్ని అందజేశామని, మూడువిడతలలో శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 53 కోట్ల 77, లక్షల 59 వేల రూపాయలు రైతన్న ఖాతాలో జమ చేసామన్నారు. ఈ పర్యాయం గ్రామాల్లో పండుగ వాతావరణం ముందుగానే కనిపిస్తుంద ని, రైతులు ఉగాది పండుగ అత్యంత వేడుకగా నిర్వహించుకోవచ్చని తెలియజేశారు. రైతు యాగయ్య మాట్లాడుతూ తనకు అక్షర పథకాలు అందలేదని పర్వతం అధికారంలో వచ్చిన వెంటనే ఏడాదికి 20,000 వేల రూపాయలు రైతన్నలకు అన్నదాతసుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా అందజేస్తుందని వచ్చిన ఆర్థిక నిధులతో వ్యవసాయాన్ని కావాల్సిన మందులను కొనుగోలు చేస్తూ.. పుష్కలంగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు.



## ప్రాబ్లమెటిక్ ప్రశ్నలే అధికం...!

**ఫిజిక్స్ పేపర్-2లో సంధించిన ప్రశ్నలపై విద్యార్థుల అసంతృప్తి**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ పరీక్షలలో భాగంగా శుక్రవారం జరిగిన సెకండ్ ఇయర్ ఫిజిక్స్ పేపర్-2పై విద్యార్థులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు. గత కొన్ని ఏళ్లుగా ఫిజిక్స్ పేపర్-2 పశ్నా పత్రంలో ఇచ్చే ప్రశ్నల సరళికి ఈ ఏడాది ఇచ్చిన ప్రశ్నపత్రానికి భారీ స్థాయిలో తేడా ఉందని విద్యార్థులు అభిప్రాయడుతున్నారు. సాధారణంగా ఫిజిక్స్ లో 8మార్కుల ప్రశ్నలలో ఒకటి మాత్రమే ప్రాబ్లమెటిక్ ప్రశ్న ఇచ్చి మిగిలినవి థియరీకి సంబంధించిన ప్రశ్నలు ఇచ్చేవారని, కానీ ఈ ఏడాది అందుకు విరుద్ధంగా మూడు ప్రశ్నలు ప్రాబ్లమ్స్ ఇచ్చి కేవలం ఒకటి మాత్రమే థియరీ ప్రశ్న ఇవ్వడం కాస్త ఇబ్బంది పెట్టిందని విద్యార్థులు వాపోతున్నారు. అలాగే రెండు మార్కుల ప్రశ్నలలో సైతం ప్రాబ్లమెటిక్ ప్రశ్నలకే ప్రాధాన్యత ఇవ్వడంతో సాధారణ విద్యార్థిని కాస్త ఇబ్బంది పెట్టారని చెబుతున్నారు. ఈ విష యాన్ని ఫిజిక్స్ అధ్యాపకులు సైతం సమర్థించారు. గతం కంటే భిన్నంగా ప్రశ్నలను సంధించ డంలో ఆంతర్యమేమిటో అర్థం కాలేదని అధ్యాపకులు సైతం విస్మయం వ్యక్తం చేస్తున్నారు. థియరీ ప్రశ్నలను నమ్ముకుని పరీక్షలకు హాజరైన విద్యార్థులు చెప్పుకోదగ్గ మార్కులు సాధించే అవకాశం లేనట్టే తెలుస్తోంది.

**ఫిజిక్స్ పేపర్-2కు 335 మంది గైర్హాజరు...** జిల్లా వ్యాప్తంగా 84 కేంద్రాలలో శుక్రవారం జరిగిన సెకండ్ ఇయర్ ఫిజిక్స్ పేపర్-2 పరీక్షకు 335 మంది గైర్హాజరైనట్లు ఆర్ఓ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 24313మందికి గాను 23978 మంది విద్యార్థులు హాజర య్యారని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు. అలాగే శనివారం ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సివిక్స్ పేపర్-1 పరీక్ష జరగమందని తెలిపారు.

## బ్యాంకర్లు విద్యా, స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి

**బ్యాంకర్లు విద్యా రుణాలను సకాలంలో మంజూరు చేయాలి**

**జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ బ్యాంకర్లను ఆదేశించారు శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్‌హాలులో జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్, ఆర్బిఐ ఎల్డీఓ నవీన్, నాబార్డ్ సునీల్, ఎల్డీఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సామంచి శర్మ, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమా వేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘా లకు రుణాలు మంజూరు చేయాలన్నారు. విద్యా హబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతవిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పిఎంఈజిపి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరులో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్‌లోన్‌కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలనీ తెలిపారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో నాబార్డ్ డి.డి.ఎం సునీల్, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు. పోతేంటిల్ లింకేడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ ఆవిష్కరణ చేయటం జరిగినది.

## అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్‌తో రైతులకు భారీ ఊరట

**జిల్లాలో 2,05,753 మంది రైతులకు సుమారు రూ.400 కోట్ల జమ**

**ఏడాదికి రూ.20,000 ఆర్థిక సహాయం- కలెక్టర్ సుమిత్ కుమార్**

**రైతుల సంక్షేమమే లక్ష్యం- ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**

**గుడిపాల, మేజర్‌న్యూస్:** రైతుల సంక్షేమం కోసం కేంద్ర-రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న "అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్" పథకం ద్వారా జిల్లాలో భారీగా ఆర్థిక సహాయం అందుతున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గుడిపాల మండలం నరహరి పేట పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 2,05,753 మంది రైతులకు మూడు విడతలుగా సుమారు రూ.400 కోట్లను డీబీటీ పద్ధతిలో రైతుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసేందుకు ఇన్పుట్ సహాయంగా ఈ పథకం ఎంతో ఉపయోగపడు తుందన్నారు. జిల్లాలో ప్రస్తుతం మైక్రోఇరిగేషన్ విధానంలో సుమారు 8 వేల హెక్టార్లలో హార్టికల్చర్ సాగు జరుగుతుండగా, మరో 20 వేల హెక్టార్లలో సాగు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వర్షపాతం తక్కువగా ఉండటంతో రైతులు ఉద్యానవన పంటలపై దృష్టి సారిం చాలని సూచించారు. పాడి పరిశ్రమను కూడా అభివృద్ధి చేసుకుంటే రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. రైతులు పండి ంచిన పంటలకు మార్కెటింగ్ సదుపాయాల కోసం అధికారులను సంప్రదించవచ్చన్నారు. అనంతరం ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని అన్నారు. కుప్పంలో ఇజ్రాయిల్ టెక్నాలజీని తీసుకు



వచ్చి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అందుబాటులోకి తీసు కొచ్చారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. "అన్నం పెట్టే ప్రతి రైతు ముఖంలో సంతోషం చూడాలనే లక్ష్యంతో సూపర్ సిక్స్‌లో అన్నదాత సుఖీభవ పథకాన్ని చేర్చారు" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20,000 ఆర్థిక సహాయం అందుతోందని వివరించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ పథకం కింద రూ.6,000, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ కింద రూ.14,000 అందిస్తోందని తెలిపారు. ఈ మొత్తం మూడు విడతలుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు. జిల్లాలో పీఎం కిసాన్ కింద రూ.2 వేల చొప్పున రూ.33.51 కోట్లు, అలాగే అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ.4వేల చొప్పున రూ.82.30 కోట్లు విడుదల చేయనుండగా, మొత్తం రూ.115.81కోట్ల మేర రైతులకు లబ్ధి చేకూరనుందని తెలిపారు. అనంతరం రైతులకు మెగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మండల స్థాయి రాజకీయ నాయకులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నేడు పాఠశాలలకు సెలవు లేదు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లాలో వర్షాల కారణంగా అక్టోబర్ 28వ తేదీన పాఠశాలలకు సెలవు ప్రకటించడం జరిగిందని, అందుకు బదులుగా నేడు రెండవ శనివారం పని దినంగా ప్రకటించామని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శనివారం పాఠశాలలను యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సిద్ధం చేసేందుకు 75 రోజులు ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్ట్, సమ్మర్ వీడియోస్ విద్యా శక్తి కార్యక్రమాలు, ఒకటో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు నో బ్యాక్ డేగా పరిగణిస్తూ యధావిధిగా పాఠశాలలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు.

# బాలికలకు హెచ్‌పివి వ్యాక్సిన్



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** 14 సంవత్సరాల నిండిన ప్రతి బాలిక హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించుకోవాలని వైద్యాధికారి మురళి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మహిళలలో ఏర్పడుతున్న గర్భ కోశ క్యాన్సర్ నివారణకు ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్ ఉచితంగా వేయిస్తున్నదని, ఈ వ్యాక్సిన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని కావున తల్లిదండ్రులు 14 సంవత్సరములు నిండిన బాలికకు తప్పకుండా ఈ వ్యాక్సిన్ వేయించి గర్భ కోశ క్యాన్సర్ నుంచి రక్షించు కోవాలని ఆయన కోరారు. ఈ వ్యాక్సిన్ వేయడం ద్వారా తేలికపాటి జ్వరం వస్తుందని రెండు రోజుల్లో అదే తగ్గిపోతుంది అని కావున ఎవరు భయపడాల్సిన పనిలేదని వైద్య అధికారి మురళి తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధి శిక్షణకు టెండర్ల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పీజీ విద్యార్థు లకు ఉపాధి నైపుణ్యాలకు అవసరమైన ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహణకు టెండర్లకు ఆహ్వానం పలికారు. ఈ మేరకు శుక్రవారం పద్మావతి మహిళా వర్సిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. పూర్తి వివరాలకు యూనివర్సిటీ వెబ్ సైట్‌ను సందర్శించగలరని ప్లేస్మెంట్ ఆఫీసర్ ప్రొఫెసర్ బి కిషోరి తెలిపారు.

# మహిళా వర్సిటీలో ఘనంగా పై-డే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**



పద్మావతి మహిళా వర్సిటీలోని గణిత విభాగంలో శుక్రవారం పై-డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌వియు గణిత శాస్త్ర విభాగ ప్రొఫెసర్ డి భారతి ముఖ్యఅతిథిగా హాజరై గణిత విభాగ విద్యార్థులు ప్రదర్శించిన వినోద గణిత నమూనాలను పరిశీలించారు. నేటి ప్రపంచంలో పై ప్రాముఖ్యతను విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. గణిత రంగంలో వివిధ గణిత శాస్త్రజ్ఞుల జీవిత సహకారాల గురించి ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా ఉత్తమ పోస్టర్ ప్రెజెంటేషన్ ఉత్తమ గణిత నమూనాలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డా.సి.వెంకటలక్ష్మి, సహాయ ఆచార్యులు డా.ఎం.శివ పార్వతి, అధ్యాపకులు డా.బి.విశాలి, డా.కె. మంజుల, డా.పి.డి.సెల్వి, డా.ఎ.శోభ, విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అన్నదానానికి విరాళం



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు రాజమండ్రి వాస్తవ్యులు వోగిరాల వెంకట భరత్ కిషోర్ వారు వారు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వారిచే నిర్వహించబడుచున్న నిత్యాన్నదాన పథకంనకు రమ రూ.50,000 విరాళంగా సమర్పించియున్నారు. ఆలయ అధికారులు వారికి అంతరాలయం దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు.

# శ్రీవారి అభిషేక సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:**
తిరుమల శ్రీవారిని పలువురు సినీ ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో ప్రముఖ సినీ దర్శకుడు బాబీ, ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ లు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.





# ఎమ్మెల్యే సాయం వెలకట్టలేనిది

**– శ్రీ దుర్గా మృతి పై రాజకీయం చేయడం తగదు : షణ్ముగం**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అందించిన సాయం, సహకారం తమ కుటుంబానికి వెలకట్టలేనిదని మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి షణ్ముగం పేర్కొన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి శ్రీ దుర్గా మృతిపై వైఎస్‌ఆర్‌సిపి నేతలు రాజకీయం చేయడం తగదని అన్నారు. శుక్రవారం చిత్తూరు లోని జాతీయ బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్‌చార్జి విజయానంద రెడ్డి, తమ కుమార్తె శ్రీ దుర్గా మృతిపై ఎమ్మెల్యే లేదా వారి ట్రస్ట్ ద్వారా ఎటువంటి ఆర్థిక సాయం అందలేదని చెప్పడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తన కుమార్తెకు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి అపోలో ఆసుపత్రిలో సరైన వైద్యం అందకపోవడంతోనే మృతి చెందినట్లు పోస్టుమార్టం ద్వారా తెలిసిందని తెలిపారు. ఈ విషయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ సహకారంతో అపోలో యాజమాన్యంపై మూడు నెలలు పోరాటం చేసినట్లు చెప్పారు. ఈ పోరాటానికి మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను కోరినప్పటికీ వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌చార్జి విజయానంద రెడ్డి స్పందించకపోవడం కాకుండా అపోలో యాజమాన్యంతో నాకు బంధుత్వం ఉందని చెప్పిన పెద్దమనిషి ఈరోజు నా కుమార్తె మరణాన్ని గురించి మాట్లాడుతుంటే విడ్డూరంగా ఉంది. ఎమ్మెల్యే ట్రస్ట్ నుండి రూ.20 లేదా 30 లక్షలు ఇవ్వలేదని విమర్శించడం సరైంది కాదని, తమ కుటుంబానికి ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు ఎప్పటికప్పుడు అండగా నిలుస్తున్నా రని తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సహా పార్టీ నాయకులు, కార్యకర్తలు సొంత కుటుంబంలా ఆదరించారని చెప్పారు. అంత్యక్రియలు పూర్తయ్యే వరకు ఎమ్మెల్యే కుటుంబం, పార్టీ నాయకులు, జిల్లా కలెక్టర్ తమ కుటుంబానికి అండగా ఉన్నారని తెలిపారు. శ్రీ దుర్గా జ్ఞాపకార్థం సంతపేట నుండి బర్రెల గ్రౌండ్ వరకు రూ.38 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి ఆ రోడ్డుకు "శ్రీ దుర్గా స్ట్రీట్" అని పేరు పెట్టనున్నట్లు చెప్పారు. ఈ రోడ్డును ఇన్‌చార్జ్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు సహకారాన్ని అందించండి లేకపోతే మౌనంగా ఉండండి అంతేతప్ప అసత్య ఆరోపణలు చేస్తూ పత్రికల ముందు ప్రకటనలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు.

# ఎన్సీసీ విద్యార్థినికి అరుదైన గౌరవం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** తిరుపతి ఎన్సీసీ గ్రూప్లోని 29 (ఎ) బెటాలియన్ చెందిన క్యాడెట్ అనన్య ఉపాధ్యాయ్కు అరుదైన గౌరవం దక్కింది. న్యూఢిల్లీ వేదికగా ఈ ఏడాది జనవరి 26 వతేదీ రిపబ్లిక్డే సందర్భంగా నిర్వహించిన రిపబ్లిక్ డే క్యాంప్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని అనన్యను ఎన్సీసీలో ఇచ్చే అత్యున్నత పురస్కారాలలో ఒకటైన డైరెక్టర్ జనరల్ ఎన్సీసీ కమెండేషన్ కార్డు వరించింది. ఈ మేరకు శుక్రవారం తిరుపతి ఎన్సీసీ ప్రధాన కార్యాలయంలో గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దాహియా విద్యార్థిని అనన్య ఉపాధ్యాయ్కు అరుదైన పురస్కారాన్ని అందజేశారు. విద్యార్థిని ప్రస్తుతం తిరుచానూరులోని ఎడిఫై పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఎన్సీసీలో జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి అత్యుత్తమ గౌరవాన్ని పొందిన ఆమెను ఎన్సీసీ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు ప్రశంసించారు.



# అభివృద్ధి చూసి ఓర్వలేకే ఆరోపణలు

**– బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్**
**– ప్రజల సంక్షేమమే మా ప్రధాన లక్ష్యం: ఎంపీపీ హరిప్రసాద్**



**గుడిపాల, మేజర్ న్యూస్:** వైసీపీ నాయకులు చేసిన విమర్శలపై గుడిపాల ఎంపీపీ గోల్ల హరిప్రసాద్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు తీవ్రంగా స్పందించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకే కొందరు నాయకులు అనవసర ఆరోపణలు చేస్తూ రాజకీయ బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ విషయాలను వారు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎంపీపీ మాట్లాడుతూ గుడిపాల మండల అభివృద్ధి కోసం ఇప్పటికే సుమారు రూ.30 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ రహదారులు, తాగునీటి సదుపాయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి వంటి అనేక రంగాల్లో పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే స్పందిస్తూ పరిష్కారం చూపే ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. మండల అభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ గుడిపాల మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నిరంతరం కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు నాయకులు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలు నిజానిజాలను బాగా తెలుసుకుంటారని వారు పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు రాబోయే సర్పంచ్ ఎలక్షన్లలో ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలలో ప్రజలే మంచి గుణపాఠం చెబుతారని సుబ్రహ్మణ్యం నాయుడు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు శరత్ కుమార్, చల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు ఎక్కడైతే గౌరవింపబడతారో ఆ భూమి పుణ్యభూమి అవుతుంది

**– మహిళా దినోత్సవ వేడుకల్లో యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్**

**యాదమరి, మేజర్‌న్యూస్:**



మహిళలను గౌరవించడం భారత దేశ సంస్కృతిని అందుకే ప్రపంచ దేశాలు మన స్త్రీల పట్ల గౌరవంగా నడుచుకుంటున్నారని ఇది స్త్రీ జాతికే గర్వకారణం అంటూ మండల వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మహిళా సిబ్బందిని ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఉద్దేశించి వైద్యాధికారి మాట్లాడుతూ సమాజంలో అందరూ సమానమే అన్న నానుడితో ముందుకెళుతున్నామని పురుషులతో సమానంగా మహిళలకు కూడా అన్ని విధాల హక్కులు ప్రభుత్వాలు కల్పించి పురుషులతో సమానంగా ముందుకు తీసుకెళుతుందన్నారు. ఇది చాలా శుభ పరిణామన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా ముందుకు సాగుతున్నారని అయినా వారికి ఇవ్వాల్సిన తగు గౌరవం స్థానం ఇచ్చినప్పుడు మ రింత సంతృప్తి మహిళల్లో ఉంటుందని పేర్కొన్నా రు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు శైలజ మాట్లాడుతూ వంశాభివృద్ధికి, కుటుంబాభివృద్ధికి దేశ ప్రగతికి కావాల్సిన యువతను మహిళ అందిస్తున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం బంగారు పాల్యం తాలూకా అధ్యక్షులు సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఒక కుటుంబం ఒడిదుడుకులు లేకుండా ముందుకు సాగాలంటే భార్యాభర్తలు ఇరువురు కలిసిమెలిసి జీవనం సాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంకా పిహెచ్ఎన్ నిర్మలమ్మ, హెల్త్ సూపర్వైజర్ సెల్వరాణి, యాద మరి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఎం ఎల్ హెచ్ పిలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా 10 మంది ఉత్తమ సేవలు అందించిన మహిళలను సన్మానించడం జరిగింది.

## వడదెబ్బ గురించి విద్యార్థులకు అవగాహన



**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని తీర్థం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, తీర్థం పీహెచ్ సి డాక్టర్ పద్మావతి ఆదేశాలమేరకు హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కాంతమ్మ వడ దెబ్బ గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమం లో కాంతమ్మ మాట్లాడుతూ వేసవికాలములో వచ్చు డయేరియా టైఫాయిడ్ వడ దెబ్బ వంటి వ్యాధులు రాకుండాజాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు ఎండలో వెళ్ళినప్పుడు కాళ్ళకు చెప్పులు, తలపై టోపీ కానీ గొడుగు కానీ తీసుకొని వెళ్ళాలని అలాగే కాటన్ దుస్తులు ధరించాలని ద్రవాహారం ఎక్కువ తీసుకోవాలని మసాలాలు ఉన్న ఆహారం తగ్గించాలని ఆహారం తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి ఎండలో ఎక్కువగా తిరగడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలి అని విద్యార్థులకు చెప్పడం జరిగింది. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యోగ లక్ష్మి ఉపాధ్యాయులు ఆషా శాంతమ్మ పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యా మగ్ర వితరణ



**విజయపురం: మేజర్ న్యూస్:** మండలంలోని గంగమాంబ పురం ఉన్నత పాఠశాల శనివారం విద్యార్థులకు సుమారు 45 మందికి పబ్లిక్ పరీక్ష రాయడానికి ఉపయోగపడే పరీక్ష అట్ట 10వ తరగతి వారికి వితరణంగా దాత విశ్రాంతి ఉపాధ్యాయులు చంద్రయ్య చేతులమీదుగా అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అలంపరుచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జంబాడ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం



**విజయపురం మేజర్ న్యూస్:** మండలంలోని జంబాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ లక్ష్మీపతి రాజు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ 10 వ తరగతి పిల్లలు రాబోయే పరీక్షలలో ఒత్తిడి లేకుండా ఉండాలని, ఆటలు పాటలు కట్టిపెట్టి పరీక్షల పైన దృష్టి పెట్టాలని, ఎంతో మంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలో ఉన్నారని, మీరు కూడా ఉన్నతస్థాయిలో ఉండి విద్య నేర్పిన గురువులకు , మీ తల్లితండ్రులకు , మీరు ఉండే ఊరికి మంచి పేరు తెచ్చే విధంగా తయారుఅవ్వాలని తెలియజేశారు. పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయం ఎప్పుడూ కావాలన్నా చేస్తానని తెలియజేశారు. అనంతరం పోటీలలో గెలుపొందిన పిల్లలకు మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్ రాజు, రవి రాజు, స్కూల్ కమిటీ చైర్మన్ , మండల విద్యాశాఖ అధికారి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు, పిల్లలు, తల్లితండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాలు అవసరం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఎంతో అవసరమని ఎస్ జి ఎస్ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ ట్రైనింగ్ పోగ్రామ్ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చదువుతో పాటు కమ్యూని కేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందగలరన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇన్చార్జి డాక్టర్ పి సృజన మాట్లాడుతూ శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను వినియోగించుకుని తమ వ్యక్తిత్వాన్ని ఆత్మవిశ్వాన్ని విశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. పి.చంద్రయ్య, పి.మురళీకృష్ణ, వి.భువనేశ్వరి, ఎ.శ్రీరామ్ పాల్గొని విద్యార్థులకు మల్టీ స్కిల్స్ ప్రోగ్రాం చాలా అవసరమని ప్రతి ఒక్కరూ వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం కమ్యూనికేషన్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పది పరీక్షలు రాసే విద్యార్థులకు ఉచిత ప్రయాణం..

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఈనెల 16వ తేదీ సోమవారం నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు జరగబోవు 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ప్రయాణం కల్పించనున్నట్లు జిల్లా డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి. విశ్వనాధ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడిందన్నారు. విద్యార్థులు తమ నివాస స్థలం నుంచి పరీక్షా కేంద్రం వరకు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు అనుమతి ఇచ్చింది.పల్లె వెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ బస్సులలో మాత్రమే ఈ సదుపాయం ఉంటుందన్నారు. పరీక్షలు సెలవు దినాలలో ఉన్నప్పటికీ విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని డిప్యూటీ సిటిఎం కోరారు.అదేవిధంగా పరీక్షల రోజుల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సరిపడినన్ని ట్రిప్పులు చెప్పవలసిందిగా జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.జగదీష్ జిల్లాలోని అన్ని డిపో మేనేజర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

# 15న కచ్చపి ఆడిటోరియంలో ఉగాది వేడుకలు




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుంచి స్థానిక తుడా కార్యాలయం పక్కనున్న కచ్చపి ఆడిటోరియం నందు విశ్వశ్రీ సాహితీ సమాఖ్య,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో "శ్రీ పరాభవ నామ సంవత్సర" ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు విశ్వశ్రీ సాహితీ సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు,రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ లింగోట్ల రమేష్ నాథ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరులు సమావేశంలో వారు మాట్లాడుతూ..ఇప్పటికే జాతీయ స్థాయిలో ఉగాది కథల పోటీ నిర్వహించామని ఇందులో ఐదు రాష్ట్రాల నుంచి 175 మంది కథకులు పోటీలో పాల్గొన్నారు. వీరిలో ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు,అలాగే ఐదు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించడం జరిగిందన్నారు. వీటికి అదనంగా మరో పాతిక కథలతో 18 ఉగాది కవితలతో"శ్రీ వసంత వీచిక"అనే పేరుతో ప్రత్యేక సంచికను ముద్రించామన్నారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ లింగోట్ల రమేష్ నాథ్ 75వ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలిదండ నిత్యానందరావు హాజరవుతారన్నారు.కథ సంచిక రూపకల్పనలో బహుమతుల ఎంపికలో పాల్గొన్న న్యాయ నిర్ణేతలు ఆచార్య మధురాంతకం నరేంద్ర,ఆచార్య కొలకలూరి మధు జ్యోతి ముఖ్య అతిథులుగా పాల్గొంటారని వారు వివరించారు. ఉగాది ప్రాశస్త్యం గురించి డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ వివరిస్తారని తెలిపారు. వేడుకల్లో భాగంగా "శ్రీ వసంత వీ" పుస్తక ఆవిష్కరణ,కథల పోటీ విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందన్నారు.అదేవిధంగా తిరుపతి నగరంలో సాహితీ కళాశాల రంగాలలో విశేష కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులకు సత్కారం ఉంటుందన్నారు.

## ఘనంగా అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమం



**శాంతిపురం మేజర్‌న్యూస్:** "అన్నదాత సుఖీభవ" మూడో విడత కార్యక్రమం సందర్భంగా మండలంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు.చ కార్యక్రమంలో మండలానికి చెందిన 36, 473 మంది రైతులకు సుమారు రూ.19.76 కోట్లు మూడో విడత లో భాగంగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. అయితే 1,2,3 విడతలు లో భాగంగా మొత్తం 36,473 మంది రైతులకు మొత్తం 67.49 కోట్లు జమ చేశారు.కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ చాలా వరకు గత 20 సంవత్సరాలు బోరు బావుల్లో నీళ్లు ఆగిపోయిన బోర్లు కూడా ఈరోజు జలకళ సంతరించు కొని రైతుల శ్రేయస్సుకు పాటుపడుతున్న ముఖ్యమంత్రిని సదా ఎల్లప్పుడూ ఆశీర్వదిస్తారని కోరారు. కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పిఎంకె హుడా చైర్మన్ డాక్టర్ సురేష్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, మార్కెట్ చైర్మన్ మునిరాజు, మండల అధ్యక్షుడు ఉదయ్ కుమార్ , సింగల్ విండో చైర్మన్ గోపాల్, స్టేట్ లేబర్ డైరెక్టర్ విశ్వనాథ నాయుడు, కుప్పం జనసేన ఇన్చార్జి డాక్టర్ నరేష్, బిజెపి కాంసెన్సీ ఇన్చార్జ్ తులసి నాథ్ సర్పంచ్ విజయరామిరెడ్డి యూనిట్ ఇంచార్జ్ బిఆర్ లోకేష్, చంద్రశేఖర్ పలువురు ఎంపీటీసీలు క్లస్టర్ ఇంచార్జిలు రాజేంద్ర నాగ రాజు మనీ సర్పంచులు బోర్డు డైరెక్టర్లు టీడీపీ నాయకులు,వ్యవసాయ ఉద్యానవన పట్టు పరిశ్రమ ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రావారి పాలెంలో భూవివాదంపై ఉద్రిక్తత



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** మండలంలో చంద్రగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి దేవర మనోహర్ దౌర్జన్యం చేయడంతో భూ వివాదం పై తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. యర్రావారి పాలెం సంతగేటు సమీపంలో ఉన్న భూమి విషయంలో జనసేన ఇంచార్జి దేవర మనోహర్ అనుచరులతో శుక్రవారం హల్చల్ చేశారు..వివరాలు ఇలా ఉన్నాయి.. యర్రావారిపాలెం మండలం, యర్రావారి పాలెం సంతగేటుకు ఎదురుగా ఉన్న యర్రావారి పాలెం రెవిన్యూ గ్రామానికి చెందిన యర్రా గుణసుందరి కి చెందిన సర్వే నంబర్ 1310/2ూ లో సుమారు 0.36 సెంట్ల స్థలంలోకి నకిలీ రిజిస్ట్రేషన్ పత్రాలతో చంద్రగిరి నియోజకవర్గ జనసేన ఇంచార్జి దేవర మనోహర్ తన అనుచరులతో కలిసి అక్రమంగా ప్రవేశించి యంత్రాలతో భూమిని చదును చేయడంతో భూయజమానులు అడ్డుకోవడానికి ప్రయత్నించగా ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గతంలో పలుమార్లు తన అనుచరులతో స్థలంలోకి దౌర్జన్యంగా ప్రవేశించి రాతి కుసాలను పగుల గొట్టారు. అప్పుడు బాధితులు అడ్డుపడటం తో వెనుతిరిగారు. ప్రస్తుతం అధికారాన్ని అడ్డుపెట్టుకొని భూయజమానుల బెదిరించడంతో భయభ్రాంతులకు గురైన భూయజమానులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించి దేవర మనోహర్, అతని అనుచరుల వల్ల తమకు ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేశారు. తమ భూమిలోకి అక్రమంగా చొరబడి పనులు నిర్వహిస్తున్నారని, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అదే విధంగా మండల రెవెన్యూ అధికారులను కూడా కలిసి తమ భూమిని ఆక్రమణదారుల నుంచి కాపాడాలని బాధితులు రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ముచ్చువోలు పాఠశాలలో వీడ్కోలు సభ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా 10 వతరగతి పాఠశాల విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు పదవ తరగతిలో ఉత్తీర్ణత అధిక శాతం సాధించాలని ఆకాంక్షించారు. పదవ తరగతి విద్యార్థులకు తొలి మెట్టని జీవితంలో మైలురాయని ఇక కష్టాలు పరీక్షలతో ఉత్తీర్ణత సాధించినప్పుడు పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తేవాలని కోరారు. ప్రతి ఒక్క విద్యార్థి పాఠశాలల్లో ఉపాధ్యాయుల దగ్గర చక్కని అంశాలు నేర్చుకుని ఉత్తీర్ణతకు సిద్ధమయ్యారని ఎలాంటి ఒత్తిడిలకు లోనవ్వకుండా పరీక్షలు రాసి తమ ప్రతిభను చాటాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ ఆదర్శం నిలవాలని తెలిపారు. అంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం, శర్మ, నరసింహులు, నాగరాజు, నిర్మల, కుమారి, చంద్ర, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ శ్రీకాళహస్తి మండల కన్వీనర్ చంద్రశేఖర్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థులు పాద పూజ చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు స్వీట్లు పంచి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## 28 నుంచి డీడీఈ డిప్లొమో పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీయూ డీడీఈ ఆధ్వర్యంలో డిప్లొమో ఇన్ గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ కోర్సుకు సంబంధించి థియరీ పరీక్షలు ఈనెల 28 నుంచి ప్రారంభం కానున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా. రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు పరీక్ష ఫీజును ఈనెల 15లోపు చెల్లించాల్సి ఉంటుంద న్నారు.

## ఔషధ రంగంలో సాంకేతికత అవసరం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** ఔషధరంగంలో సాంకేతికత ఎంత అవసరమని జార్ఖండ్ లో లోని ఉష కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ నాగరాజును అన్నారు శుక్రవారం వెంకటరామపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో ఏఐ 3డి ప్రింటింగ్ నూతన ఆవిష్కరణలపై జాతీయ సదస్సు జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఔషధ పరిశోధనలపై ఆధునిక విధానాల గురించి విద్యార్థులకు వివరించారు ఐక్యూఏసి ఐ క్యు ఏసి ఐస్ ఐసి ఆర్ డి సెల్ సంయుక్తంగా నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారువివిధ కళాశాలల. నుంచి వచ్చిన విద్యార్థుల తమ పరిశోధనల పై. మౌఖిక ఈ పోస్టర్ ప్రదర్శనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నిరంజన్ బాబు వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నరాజు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నో జన్మల పుణ్యఫలంతోనే వైదిక విద్యనభ్యసించే అవకాశం

### శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతి స్వామీజీ



**తిరుమల, మేజర్‌న్యూస్:** ఎన్నో జన్మల్లో పుణ్యం చేసుకుంటేగానీ వైదిక విద్యను అభ్యసించే అవకాశం కలగదని శృంగేరీ శారదా పీఠం ఉత్తరాధికారి విధుశేఖర భారతిస్వామీజీ తెలియజేశారు. తిరుమలలోని ధర్మగిరి వద్ద ఉన్న శ్రీవేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠంలో ఆరు రోజుల పాటు నిర్వహించిన 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సులో చివరిరోజైన శుక్రవారం సమాపనోత్సవానికి (విజయోత్సవానికి) విశిష్టఅతిథిగా ఆయన విచ్చేశారు. ఆయన వేద విద్యార్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేస్తూ ధర్మమే సమస్త ప్రపంచానికి ఆధారమని, వైదికమార్గం ద్వారానే ప్రపంచ శ్రేయస్సు లభిస్తుందని చెప్పారు. పరమ పవిత్రమైన తిరుమలక్షేత్రంలో ఉన్న వేద విజ్ఞాన పీఠం ప్రాచీన కాలం నుండి వేద, శాస్త్ర, ఆగమ విద్యలకు



సంజీవనిగా నిలుస్తోందన్నారు.వైదిక విద్య చాలా ఉత్కృష్టమైన విద్య అని, అన్ని ప్రమాణాల్లో వేదాలే సర్వ శ్రేష్టమైనవి అని తెలిపారు. వైదిక విద్యకు ఆచారం, సాంప్రదాయమే ముఖ్యమని చెప్పారు. వైదిక విద్యను అభ్యసించిన వారిని సమాజం మొత్తం గౌరవించాలని తెలియజేశారు.అనంతరం ఆయన పరీక్షల్లో ఉత్తీర్ణులైన 313 మంది విద్యార్థులను సన్మానించి విజయ పత్రికలను ప్రదానం చేశారు. కాగా వేద, శాస్త్ర, ఆగమాల్లోని 37 విభాగాల్లో దేశవ్యాప్తంగా 412 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 313 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 202 మంది ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులవ్వగా, 111 మంది ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఈ కార్యక్రమంలో శ్రీ వేంకటేశ్వర వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివసుబ్రహ్మణ్య అవధాని, ఇతర పండితులు పాల్గొన్నారు.

# ముగిసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కరకంబాడీ రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో గత వారం రోజులుగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు శుక్రవారం ముగిసింది. కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్, ఐఈఈ ఉమెన్ ఇన్ ఇంజనీరింగ్, ఇంటర్నల్ క్వాలిటీ అషూరెన్సు సెల్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో విద్యార్థినులకు, మహిళ ఉద్యోగులు, సిబ్బందికి పలు క్రీడా, టెక్నికల్, వ్యక్తిత్వ వికాస పోటీలను నిర్వహించారు. పోటీలలో ప్రతిభ చూపిన మహిళలకు, విద్యార్థినులకు అతిథులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరుకు చెందిన అడ్వకేట్ డాక్టర్ ఆకుల వనజ హాజరై మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల డైరెక్టర్ మన్నెం అరవింద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో వున్నారని, కళాశాలలో విద్యార్థినిలు చదువులో రాణిస్తూ మంచి మార్కులతో పాస్ అవుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి, సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ వాసు, ప్రోగ్రాం కన్వీనర్ కౌశల్ శ్వర్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు ఐన ఘటన మండలంలోని గుర్రపుతోపు 71వ జాతీయ రహదారి వద్ద చోటు చేసుకుంది. స్థానికుల సహాయం మేరకు సహాయం అందుకున్న ఎస్సై దారం ఆదిలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. పోలీసుల కథనం మేరకు మండలంలోని గుర్రపుతోట సమీపంలో కారు లారిని వెనుక నుండి ఢీ కొట్టడంతో ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో అభినవ్, వంశీ, గౌతమ్, గాయపడ్డారు. అరుణాచలం నుండి తెనాలికి వెళుతుండుంగా కారు అదుపుతప్పి ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వాసుల తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



# స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలి

### బ్యాంకర్లు విద్యా రుణాలను సకాలంలో మంజూరు చేయాలి

### జిల్లా రెవెన్యూ ఆఫీసర్ నరసింహులు




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు బ్యాంకర్లను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హోదాలో డిఆర్ఓ నరసింహులు , ఆర్బిఐ ఎల్డిఓ నవీన్, నాబార్డ్ డిడిఎం సునీల్, ఎల్డిఎం గుంటూరు రవి కుమార్, యూనియన్ బ్యాంక్ రీజినల్ హెడ్ సోమంచి శర్మ వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు మాట్లాడుతూ వార్షిక జీవనోపాధి ప్రణాళిక ప్రకారం డిజిటల్ ఎంసిపి ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. విద్యా హబ్ అయినా తిరుపతి జిల్లాలో పలు విశ్వవిద్యాలయాలు ఉన్నాయని, విద్యకు సంబంధించిన రుణాల విషయంలో ప్రత్యేక ప్రాధాన్యతవిస్తూ రుణాలు మంజూరు చేయాలని తెలిపారు. పిఎంఈజిపి పథకం రుణాలు మంజూరైన యూనిట్లు అన్ని గ్రౌండింగ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు రుణాల మంజూరు విషయంలో వెనకబడి ఉన్నాయని ఎలాంటి జాప్యం చేయకుండా రుణాలు మంజూరు చేయాలన్నారు. బ్యాంకర్లందరూ రుణాల మంజూరులో నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. జిల్లాలో వర్షాలు అధికంగా పడే అవకాశం ఉన్నందు వలన క్రాప్ లోన్ సంబంధించిన రుణాల విషయంలో బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్‌లోన్‌కి సంబంధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయాలనీ తెలిపారు. జిల్లాలో ఫైనాన్సియల్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ లావాదేవీలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించాలని తెలిపారు ఈ సమావేశంలో నాబార్డ్ డిడిఎం సునీల్, డిఆర్డిఏ పిడి శోభన్‌బాబు, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19న గోవిందరాజస్వామివారి ఆలయంలో ఉగాది ఆస్థానం

### మార్చి 16న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో మార్చి 19న ఉగాది పర్వదినం సందర్భంగా ఆస్థానం జరుగనుంది. ఇందులో భాగంగా సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాల, కొలువు, పంచాంగ శ్రవణం, అర్చన నిర్వహిస్తారు. సాయంత్రం





4.30 నుండి 6 గంటల వరకు పంచాంగ శ్రవణం, ఉగాది ఆస్థానం జరుగనుంది.

**కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం...** గోవిందరాజస్వామివారి ఆలయంలో మార్చి 16వ తేదీ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. మార్చి 19న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సోమవారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి దర్శనానికి అనుమతిస్తారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్స్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారమ్మ ఆలయం సమీపంలో ఉన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి వృద్ధులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అవసరమైన వాటర్ ప్యూరిఫైయర్‌ను కూడా అందజేశారు. అంతేకాకుండా అక్కడ ఉన్న వృద్ధులందరికీ ఉచితంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. వృద్ధులు కూడా ల్యాబ్ టెక్నీషియన్స్ చేసిన సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబ్, వేణు, షకీల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## శివ హోటల్ క్యాటరింగ్ ప్రారంభోత్సవం



**పాకాల,మేజర్ న్యూస్:** హోటల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికిన హోటల్ యాజమాన్యం, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. హోటల్ లో అల్పాహారం తిని డబ్బులు చెల్లించిన ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



**చిన్నగొట్టిగల్లు, మేజర్ న్యూస్:** మండలంలోని లంకిపల్లె వారిపల్లి గ్రామానికి చెందిన గుర్రప్ప నాయుడు, గాయత్రి దంపతుల కుమార్తె మణిదీపిక పుట్టిన రోజు సందర్భంగా రాస్ వృద్ధాశ్రమంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నగొట్టిగల్లు మండలంలోని వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అన్నదానం చేసి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వృద్ధులకు ఆహారం పంపిణీ చేసి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వృద్ధాశ్రమం నిర్వాహకులు పాల్గొన్నారు.

## రోటరీచే వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో సాయిరామ్ చారిటీస్ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం రోటరీ క్లబ్ అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గూడూరు పట్టణంలోని వాటర్ ట్యాంక్ ప్రాంతంలో ఉన్న సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో రోటరీ వేస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పోచారెడ్డి ధనుంజయ రెడ్డి, సుమన్ కుమార్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, కసిరెడ్డి విజయ రాఘవరెడ్డిల జ్ఞాపకార్థం దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి దాతృత్వంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ ఎల్లసరి గోపాల్ రెడ్డి, ట్రైనీ వాసు గౌడ్, బండి ధనుంజయ రెడ్డి, కోట కృష్ణ, బలరామిరెడ్డి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



**బైరెడ్డిపల్లి, మేజర్ న్యూస్:** పలమనేరు-కుప్పం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శుక్రవారం మండల కేంద్రం లో జాతీయ రహదారుల అధికారులు, మండల రెవెన్యూ సిబ్బంది కలిసి బాటగంగమ్మ గుడి నుండి జనార్దన్గౌడు ఇంటివరకు ,రోడ్డుకు ఇరుప్రక్కల ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టినటువంటి ఇళ్లు షాపులకు సంబంధించిన ప్రదేశానికి హద్దులను నిర్ణయించడం జరిగినది. ఈ సందర్భంగా నేషనల్ హైవే అధికారులు మాట్లాడుతూ ట్రాఫిక్ ఎక్కువ అయినందున, వాహనాలు నడపడానికి ఇబ్బంది కలుగుతున్నదని,అటు ఇండియన్ బ్యాంకు నుండి చెక్ పోస్ట్ కూడలి చెన్నై టు బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే లింకు రోడ్డు వరకు,రోడ్డును ఆక్రమించుకున్న వారికి నోటీసులు జారీ చేయనున్నారు. రెండు రోజులలో ఆక్రమణలు తమకు తాముగా తొలగించాలని లేనిపక్షంలో జరిమానాలు విధించి ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని నేషనల్ హైవే అధికారులు తెలియజేశారు.

## వాకాడులో రాగి అంబలి, మజ్జిగ సలివేంద్రం



**వాకాడు మేజర్‌న్యూస్ :** మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక అశోక స్తంబం కూడలిలో చల్లటి రాగి అంబలి, మజ్జిగ సలివేంద్ర నిర్వహించారు. ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకుని, అలాగే తూర్పుకనుపూరు ముత్యాలమ్మ జాతరకు వెళ్లి తిరుగు ప్రయాణంలో అలసటతో వచ్చే భక్తుల దాహని తీర్చడం కొరకుచల్లటి రాగి అంబలి, మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తెలిపారు. ప్రతి ఏటా ఈ కార్యక్రమం ని ర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నెలమల్లి' సురేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నాకు చెప్పులు కొనిచ్చే స్థాయి నీది కాదు కిరణ్

### -వైసిపి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు గీత యాదవ్




**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** నువ్వు చెప్పినట్టు నేను వేసుకునేది 200 రూపాయలు చెప్పులు కాదని, పదివేల రూపాయల చెప్పులని కావున నాకు కొనిచ్చేస్థాయి నీకు లేదన్న విషయం గుర్తుపెట్టుకోవాలని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ కు వైసిపి మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతా యాదవ్ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..మహిళలను అన్ని విధాల వాడుకుని మోసం చేసే నీచుడు కిరణ్ రాయల్ అన్నారు. ఈరోజు అతను తిరిగే కారు బెంగళూరుకు చెందిన అమ్మాయిని మోసం చేసి సంపాదించింది అని చీత్కరించారు. తిరుపతికి చెందిన మరో మహిళ లక్ష్మీ వద్ద కోటి రూపాయలకు పైగా డబ్బులు దండుకుని ఆమెను సైతం అన్ని విధాలా వాడుకుని మోసం చేసిన దుర్మార్గుడు కిరణ్ రాయల్ అని మండిపడ్డారు. అతను ఇతరులను మోసం చేసి కొనిచ్చే చెప్పులు తనకు అవసరం లేదని,అతను కష్టపడి సంపాదించిన డబ్బుతో 200 రూపాయలు పెట్టి కొనిచ్చినా..వైసీపీలోని మహిళలు అందరూ వేసుకుంటామని సూచించారు. తన ఇంట్లో కూడా ఒక ఆడబిడ్డ ఉందన్న విషయం మరచి ఇతర మహిళలను నీచంగా మాట్లాడటం,వాడుకుని వదిలేయడం కిరణ్ నైజమన్నారు. తాను యాదవ కులస్తురాలు అని చెప్పడానికి తన వద్ద కుల ధ్రువీకరణ పత్రం ఉందని,కిరణ్ ఏ కులానికి చెందినవాడు అన్న విషయం అతను కూడా కుల ధ్రువీకరణ పత్రం ప్రజలకు చూపించాలని సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి,ఆయన తనయుడు అభినయ్ రెడ్డిల గురించి మాట్లాడే స్థాయి,అర్హత కిరణ్ రాయల్కు లేదన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఐదేళ్లు పనిచేసి నగర ప్రజలకు అన్ని రకాలుగా మంచి పనులు చేశాడు. నువ్వు జనం కోసం ఏం చేసావో చెప్పడానికి ఒక్క విషయం అయినా ఉందా అని ప్రశ్నించారు. ఇంకొకసారి భూమన కుటుంబం గురించి అవాకులు చవాకులు పేలితే తిరుపతి రోడ్ల మీద తిరగనివ్వమని హెచ్చరించారు. సమావేశంలో వైసిపి పార్టీ మహిళా నాయకురాళ్ళు పద్మజ,శారద, పార్వతమ్మ,శాంతి,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# కమ్మతిమ్మయ్యపల్లె జెడ్పీహెచ్ఎస్‌లో నూతన సదుపాయాల ప్రారంభం

### -విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

**గుడిపాల, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం కమ్మతిమ్మయ్యపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ నిధులతో నూతనంగా నిర్మించిన బాలబాలికల మరుగుదొడ్లు , వంటగదిని నేడు ఘనంగా ప్రారంభించి విద్యార్థుల వాడుకలోకి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష చిత్తూరు అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మద్దిపట్ల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరుకాగా, గుడిపాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు కల్పించడం ద్వారా వారి చదువులో మరింత ఉత్సాహం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వం మరియు అధికారుల సహకారంతో పాఠశాలలు అభివృద్ధి చెందాలని, విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో అతిథులు పాల్గొని విద్యార్థులకు భవిష్యత్‌పై అమూల్యమైన సూచనలు, ఆశీస్సులు అందించారు. సర్వ శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీ-ఫైనల్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులను అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ దుశ్శాలువతో సత్కరించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం నాయుడు పదవ తరగతికి చెందిన 44 మంది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని అందజేసి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం ఇంకా కొంత నిధులుస్త్ర అవసరమని, వాటిని మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు ఉపాధ్యాయులు తెలిపారు.



## వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణకు విచ్చేయండి

### -మంత్రి సవితమ్మకు ఏపీ వడ్డెర సంఘం పిలుపు

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** త్వరలో తిరుపతిలో జరగబోవు స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మకు ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. శుక్రవారం ఈ మేరకు అమరావతిలోని మంత్రి ఛాంబర్ నందు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరుగుతున్న ఓబన్న విగ్రహ నిర్మాణ పనుల గురించి మంత్రితో చర్చించారు. విగ్రహావిష్కరణ తేదీని ప్రకటిస్తే.. కార్యక్రమానికి తాను తప్పక హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ళ మురళి, తిరుపతి జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్, ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, జాయింట్ సెక్రెటరీ రవికుమార్ పాల్గొన్నారు.





## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవండి

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

### - విద్యార్థులకు ఎగ్జామ్ కిట్, భోజనం ప్లేట్లు పంపిణీ

**గుడిపాల, మేజర్ న్యూస్:** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గుడిపాల మండలం నరహరి పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సాయంత్రం జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు సాయం చేస్తుండడం అభినందించదగ్గ విషయం అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా ఎగ్జామ్ కిట్ పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి చంద్రశేఖర్ నాయుడు అందించిన భోజనం ప్లేట్లను పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ హరి, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు సుబ్బ నాయుడు, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, నగర అధ్యక్షుడు నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**పూతలపట్టు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పి కొత్తకోట పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు మునిరత్నం పాఠశాల సిబ్బంది ఘనంగా వార్షికోత్సవం నిర్వహించారు అలాగే ప్రతి తరగతిలోనూ వ్యాసరచన పోటీలు ఆటలు పోటీలు, పలు అంశాలపై పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన ప్రథమ, ద్వితీయ, తృతీయ గా వచ్చిన విద్యార్తిని, విద్యార్థులకు పాఠశాల , ప్రధానోపాధ్యాయులు మునిరత్నం,పాఠశాల చైర్మన్ నాంపల్లి వెంకటేష్ బాహుమతతులు అందచేశారు అలాగే విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలను అందరినీ ఆకట్టుకున్నాయి విద్యార్థులు అద్భుతమైన నృత్యాలను చేయడానికి కృషిచేసిన హేమంత్ మాస్టర్, సంగీతం ఉపాధ్యాయులు సునీల్ కుమార్ ని పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిరత్నం, పాఠశాల సిబ్బంది, పాఠశాల చైర్మన్ నాంపల్లి వెంకటేష్, విద్యార్థిని,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## శిరసనంబేడు పాఠశాల పేరు నిలబెట్టండి

**– నాయుడుపేట ఎఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్**



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థిని విద్యార్థులు చక్కగా రాణించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరును నిలబెట్టాలని సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్, నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ అన్నారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శిరసనంబేడు నందు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శేషాచలం ఆధ్వర్యంలో ఘనంగా సరస్వతి పూజ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్ర పటానికి రకరకాల పరిమళ పుష్పాలతో అందంగా అలంకరించారు.విద్యార్థులు అందరూ విచ్చేసి సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు రావాలని కోరుకున్నారు.అనంతరం అదే గ్రామానికి చెందిన రామచంద్ర రెడ్డి విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన నాయకులు కామిరెడ్డి కేశవ రెడ్డి,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## నెల్లుట్లవారి పల్లిలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ దూడల ప్రదర్శన

**చిన్నగొట్టిగల్లు, మేజర్ న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలం నెలుట్లవారిపల్లి లో రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమం భాగంగా లేగ దూడల ప్రదర్శన శిబిరాన్ని పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశుసంవర్థక శాఖ సహాయ డైరెక్టర్ డాక్టర్ వి. రమణ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ జాతి పశువుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రీయ గోకుల్ మిషన్ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు. పాడి రైతులు మెరుగైన జాతి దూడలను పెంపకం చేయడం ద్వారా పాలు ఉత్పత్తిని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా లాభపడవచ్చని సూచించారు. కార్యక్రమంలో భాగంగా రైతులు తీసుకువచ్చిన లేగ దూడలను పరిశీలించి ఉత్తమంగా ఉన్న దూడలను ఎంపిక చేసి వాటి యజమానులకు బహుమతులు అందజేశారు. అలాగే శిబిరానికి తీసుకువచ్చిన అన్ని దూడలకు ఉచితంగా మినరల్ మిక్సర్ మరియు నులిపురుగుల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాకరాపేట పశు వైద్యురాలు డాక్టర్ నవ్య చంద్రిక, యర్రావారిపాలెం పశు వైద్యుడు డాక్టర్ కృష్ణకాంత్, సచివాలయ పశు వైద్య శాఖ సిబ్బంది, గోపాలమిత్రలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.





## రైతుల క్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

**.. అన్న దాత సుఖీభవ కార్యక్రమంలో పాల్గొన్న ‘ఎమ్మెల్యే నెలవల**

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** రాష్ట్రం లో ఉన్న రైతుల క్షేమంగా ఉండాలన్న కూటమి ప్రభుత్వం లక్ష్యంగా చేసుకొని గత ప్రభుత్వం కన్నా మిన్నగా ఏటా రైతులకు 20 వేలు అన్న రాత సుఖీభవ క్రింద సూళ్లూరుపేట నియోజక వర్గంలో ఉన్న రైతులకు 17 వేల 24 కోట్ల లబ్ది చేకూరుతుందని ఎమ్మెల్యే విజయ శ్రీ , అన్నదాత సుఖీ భవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ





‘నియేజిక వర్గంలోని రైతులకు ఉగాది పండుగ కానుకగా ఇవ్వడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రధమ స్థానం ఇస్తూ పిఎం కిసాన్, పథకం కింద రైతులకు మూడవ విడత నిధుల ను రైతులకు అన్న దాత సుఖీభవ క్రింద రైతులకు జమ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం పట్టణ ప్రాంతంలో ని జాతీయ రహదారి సమీపంలో ఉన్న వరి పంట పొలాలను పరిశీలించడం జరిగిందని కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు మంచి గిట్టు బాటు దర దక్కుతుందని దీంతో రైతులు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు , డివిజన్ స్థాయి,, మండల స్థాయి అధికారులు ‘ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం : పియం కిషాన్, రైతు భరోసా చెక్కులు పంపిణీ

**పుంగనూరు మేజర్ న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రేయస్సు ధ్యేయంగా పనిచేస్తున్నాయని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ జి నరసింహ యాదవ్ అన్నాడు.శుక్రవారం పీఎం కిసాన్22విడత,రైతు భరోసా మూడో విడత నిధులు విడుదల లో భాగంగా పుంగనూరు నియోజకవర్గ కేంద్రం యంపిడిఓ కార్యాలయం ఆవరణలో నరసింహ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని
పీఎం కిసాన్,అన్నదాత సుఖీభవ నియోజకవర్గం నిధులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అస్సాం స్టేట్ లోని గౌహతి నుండి 22 వ విడత పి. యం కిసాన్ నిధులను,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 3వ విడత అన్నదాత సుఖీభవ నిధులను రైతుల అకౌంట్లకు విడుదల చేయడం జరిగిందని , ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. ఒక్కపుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి 37,191మంది రైతులకు గాను రూ 21.23 కోట్ల మెగా చెక్ ను ముఖ్య అతిధి నరసింహ యాదవ్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి , రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల విడుదల కార్యక్రమం యొక్క ప్రత్యక్ష ప్రసారాన్ని రైతులకు తిలకించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద 4 వేలు పీఎం కిసాన్ ద్వారా 2వేలు మొత్తం 6000 రూపాయలు రైతుల ఖాతాలో నేడు జమ అయిందన్నారు.ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రతి సంవత్సరం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రైతులకు 20వేల రూపాయలు వారి ఖాతాలో జమ చేసి రైతులను ఆదుకుంటున్నారని అన్నారు.అదేవిధంగా జిల్లాకు హంగ్రీ- నీవా, ద్వారా నీళ్లు తెచ్చి రైతులకు సస్యశ్యామలంగా పంటలు పండే విధముగా కృషి చేస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని చెరువులను హంద్రీ



– నీవా కాలవ ద్వారా నీళ్ళునింపి రైతులకు సాగు,తాగు నీటి కొరత లేకుండా కూటమి ప్రభుత్వం చేస్తుందని .రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం రైతులకు వరగపెట్టింది ఏమీ లేదని గత ప్రభుత్వంలో 13వేలు ఇస్తే కూటమి ప్రభుత్వం 20 వేలకు చేసిందని ఆయన అన్నారు.రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా రైతుల కోసం అనేక సబ్సిడీ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సమీపతి యాదవ్, సోమల ఏ ఎం సి చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, కూటమి పార్టీ నాయకులు శ్రీకాంత్, సి.వి రెడ్డి , విరుపాక్షి , జగదీష్ రాజు,వెంకట్ రెడ్డి ,రామకృష్ణమరాజు , కవిత, అధికారులు ఎడిఎ శివకుమార్, ఎడిఎ (యస్ సి) శివప్రసాద్, పశు సంవర్ధక శాఖ ఎడి మనోహర్ ,పట్టు పరిశ్రమ శాఖ ఎయస్ఓ అరుణ, పుంగనూరు, చౌడేపల్లి, సోమల, సదుం, పులిచర్ల వ్యవసాయ అధికారులు రాధ, మోహన్ కుమార్, సుధాకర్, జ్యోతమ్మ, లీలా కుమారి మరియు హార్టికల్చర్ ఆఫీసర్ వరప్రసాద్, వ్యవసాయ శాఖ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్ పంటలతో అధిక లాభాలు... ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే థామస్

**– అన్నదాత సుఖీభవ రూ.20 కోట్ల 43 లక్షల చెక్కు పంపిణీ**

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ప్రతి రైతు అంతర్ పంటలతో అధిక లాభాలు పొందవచ్చు అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండల కార్యాలయం వద్ద గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ రైతులకు అన్నదాత సుఖీభవ మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తామస్ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ రైతులు చెరుకు వరి మామిడి ఇలాంటి పంటలతో పాటు అంతర్ పంటలు పండించాలని తెలిపారు డ్రాగన్ ఫ్రూట్స్ పండ్లు వివిధ రకాల పండ్లు చెట్లను పండించడం వల్ల అధిక లాభాలు పొందవచ్చు అని రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు అనంతరం గంగాధర్



నెల్లూరు నియోజకవర్గంలో 36వేల 20 కోట్ల 43 లక్షల అన్నదాత సుఖీభవ చెక్కును రైతులకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో.. ఎస్ఆర్ పురం మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు. రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ డైరెక్టర్ నాగేశ్వర రాజు, బిజెపి ఇన్చార్జ్ రాజేంద్రన్, సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమా నాయుడు, యాదవ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సోదరుడు రాజా, ఎంపీడీవో వనజ, మండల వ్యవసాయ అధికారి. అజిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్టు



**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** ఎర్రచందన వాహనంతో సహా ఇద్దరు తమిళ స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు భాకరాపేట రేంజ్ అటవీ క్షేత్రాధికారి ఎన్.వెంకటరమణ తెలిపారు. తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి వి.సాయిబాబా ఆదేశాల మేరకు గురువారం రాత్రి దీన్నెల అటవీ పరిసర ప్రాంతాల నుండి ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని రాబడిన సమాచారం మేరకు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, రేంజ్ సిబ్బంది, బేస్ క్యాంపు, స్ట్రైక్ ఫోర్స్ ప్రొటెక్షన్ వాచర్స్, తలకోన నార్త్ బీట్ పరిధిలో బోడేవాండ్ల పల్లి దగ్గర కాపు కాయడం జరిగిందన్నారు. అయితే శనివారం తెల్లవారు జామున అనుమానిత కారు రావడం గమనించి కారును ఆపడానికి ప్రయత్నించగా కారు నుండి స్మగ్లర్లు పారిపోవడానికి ప్రయ్నతించగా, కోటకాడ పల్లి దిన్నెల రోడ్డు మధ్యలో గుట్ట దగ్గర తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఇద్దరు తమిళ స్మగ్లర్లను సిబ్బంది చుట్టుముట్టి పట్టుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. వారితో పాటు ఒక కారును, 16 ఎర్రచందన దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. స్వాధీనం చేసుకొన్న కారు, 16 ఎర్రచందనం దుంగలు 238 కిలోలు వాటి విలువ సుమారు రూ.11 లక్షలు మతింపు ఉంటుందన్నారు. పారిపోయిన ముద్దాయిల కోసం గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ దాడిలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చైతన్య, ఎఫ్ బి ఓ లు వై.రాజేష్ కుమార్, జి.ప్రదీప్, జే.బి. నిఖిల్, ఎం. సదా శివయ్య, సి.రవి, డ్రైవర్ హెచ్.శంకర్, ప్రొటెక్షన్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.







# మహిళలు, పిల్లల భద్రతపై అవగాహన కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్., ఆదేశాల మేరకు శక్తి టీమ్ పోలీసులు మహిళా డిఎస్పి శ్రీలత ఆధ్వర్యంలో శుక్రవారం సి.గొల్లపల్లి గ్రామం కేశవ నగర్ లో గ్రామ సభ నిర్వహించారు. అలాగే రాజీవ్ నగర్ లోని ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థినుల కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సమాజంలో మహిళలు మరియు చిన్నారులపై జరుగుతున్న నేరాల గురించి అవగాహన కల్పించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగం వల్ల కలిగే అనర్థాలు, గుర్తు తెలియని వ్యక్తులతో చాట్ చేయడం, వీడియో కాల్స్ చేయడం, తెలియని లింక్స్ ఓపెన్ చేయడం వంటి వాటి వల్ల జరిగే సైబర్ నేరాల గురించి వివరించారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లలు ఫోన్‌లో ఎవరితో మాట్లాడుతున్నారో, సోషల్ మీడియాలో ఏం చేస్తున్నారో గమనిస్తూ ఉండాలని సూచించారు.అదేవిధంగా చైన్ స్నాచింగ్, సైబర్ క్రైమ్, బాల కార్మికత్వం , బాలల అదృశ్యం కిడ్నాప్, మహిళల అక్రమ రవాణా బాల్య వివాహాలు బాలలపై వేధింపులు ఉద్యోగ ప్రదేశాల్లో వేధింపులు మహిళలపై నేరాలు, గృహ హింసమత్తు పదార్థాల దుష్ప్రభావాలు, అలాగే ఇటీవల జరుగుతున్న డిజిటల్ అరెస్ట్ మోసాల గురించి ఉదాహరణలతో వివరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే శక్తి యాప్, టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లు వంటి వాటి గురించి కూడా అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళలు, విద్యార్థినులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, విద్యార్థినులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# యల్లమందలో బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త శాఖ ప్రారంభం



**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** యల్లమందలో బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్త శాఖను బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. అమర్‌నాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త శాఖ ప్రారంభంతో తిరుపతి ప్రాంతంలో బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖల సంఖ్య 63కు చేరుకుందన్నారు. యల్లమందలో ప్రారంభమైన ఈ శాఖ ద్వారా పరిసర ప్రాంతాల్లోని సుమారు 40 గ్రామాలకు బ్యాంకింగ్ సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు. దాదాపు 20 వేల మంది గ్రామస్థులు ఈ శాఖ ద్వారా వివిధ ఆర్థిక సేవలను పొందగలరని తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అమర్‌నాథ్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను మరింత విస్తరించడం బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశవ్యాప్తంగా బ్యాంక్ సేవలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు భవిష్యత్తులో ప్రముఖ బ్యాంకుగా ఎదగడం సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కార్యక్రమాలకు అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలు, రుణాలు, బీమా, పెన్షన్ వంటి ఆర్థిక సదుపాయాలను ప్రజలకు అందించేందుకు బ్యాంక్ కృషి చేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీనాథ్ రెడ్డి, డిప్యూటీ రీజినల్ హెడ్ ఎ.ఆర్.కే. కిషోర్, యల్లమంద శాఖాధిపతి సంజయ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనే అసత్య ప్రచారాలు నమ్మవద్దు- అజిత్ ఆనంద్





**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పంలో గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనే అసత్య ప్రచారాలు నమ్మవద్దని, కుప్పంలో గ్యాస్ సిలిండర్ లు ప్రజలకు అందుబాటులో ఉందని శ్వేత ద్వీప గ్యాస్ ఏజెన్సీ అధినేత అజిత్ ఆనంద్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్యాస్ సిలిండర్ల కొరత ఉందని కొంతమంది అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. కాగా కుప్పం పరిధిలో ప్రజలకు కావాల్సిన గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉందన్నారు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ప్రజలు ఆన్లైన్ లో బుక్ చేసుకుంటే,24 గంటల నుండి 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేస్తున్నామన్నారు. ఆన్లైన్లో కొంతమేర సాంకేతిక సమస్య ఉండడంతో బుక్ అవ్వడం లేదన్నారు.త్వరలోనే పూర్తిస్థాయిలో సమస్య పరిష్కారం అవుతుందన్నారు.



## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్ న్యూస్:** హైదరాబాద్ కు చెందిన రాధిక శ్రీ వేంకటేశ్వర సర్వ శ్రేయాస్ ట్రస్టుకు శుక్రవారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాత తిరుమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర కు విరాళం డీడీని అందజేశారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పంలో కార్యాలయ విభాగాధిపతిగా పనిచేస్తున్న ఎస్ విద్యాసాగర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ జి ఓ సంఘ అధ్యక్షులు ఎన్ విద్యాసాగర్ చేతుల మీదుగా 2026 తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ను శుక్రవారం ఆవిష్కరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎల్ బి ప్రదీప్ కుమార్ గారు వివిధ అధ్యాపకులు అధ్యాపకేతరులు కళాశాల సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ ని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది.



## కుప్పంలో శ్రీకుమారన్ తంగమాలిగై

# చెన్నై సిల్క్స్ మెగా ఎగ్జిబిషన్ ప్రారంభం



**కుప్పం,మేజర్ న్యూస్ :** ప్రముఖ ఆభరణాలు మరియు వస్త్రాల సంస్థలు శ్రీకుమారన్ తంగమాలిగై మరియు చెన్నై సిల్క్స్ ఆధ్వర్యంలో కుప్పంలో అంబికా కల్యాణ మండపంలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న మెగా ఎగ్జిబిషన్ అండ్ సేల్ ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. వినియోగదారుల సౌకర్యార్థం కుప్పంలోనే వివిధ రకాల నూతన కలెక్షన్లతో ఈ ప్రత్యేక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కుప్పం ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్న మహేష్ అంబ మాట్లాడుతూ, ప్రముఖ బ్రాండ్లైన శ్రీకుమారన్ తంగమాలిగై మరియు చెన్నై సిల్క్స్ కలెక్షన్లు ఒకేచోట అందుబాటులో ఉండటం కుప్పం ప్రజలకు మంచి అవకాశం అని అన్నారు.అదే విధంగా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విక్రమ్ నారాయణ్ మాట్లాడుతూ, సౌత్ ఇండియాలో తమ సంస్థకు 26 టెక్స్టైల్ షోరూములు మరియు 54 జ్యువెలరీ షాపులు ఉన్నాయని తెలిపారు. వినియోగదారులు ఈ నాలుగు రోజుల మెగా ఎగ్జిబిషన్‌ను సందర్శించి అందుబాటులో ఉన్న ప్రత్యేక ఆఫర్లు మరియు కొత్త డిజైన్లను ఉపయోగించుకోవాలని ఆయన ఆహ్వానించారు.నాలుగు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల సిల్క్ చీరలు, వస్త్రాలు, అలాగే ప్రత్యేకమైన బంగారు ఆభరణాల కలెక్షన్లు ప్రదర్శనలో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు.



## మూడవ విడత జై కిసాన్ పంపిణీ కార్యక్రమం

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** పూతలపట్టు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జై కిసాన్ పంపిణి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆధ్వర్యంలో రైతులకు చెక్కుల పంపిణీ చేసారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 33,881 మంది రైతులకు మొత్తం రూ.19.34 కోట్లు జై కిసాన్ పథకం కింద పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వ్యవసాయానికి తోడ్పడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళి మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే మురళి మోహన్,మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



# తిరుపతి నగర రూపురేఖల మార్పునకు శ్రీకారం చుట్టాం

## చారిత్రక తిరుపతి నగరానికి తొలి మేయర్ కావడం నాకు లభించిన అరుదైన గౌరవం




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ చివరి కౌన్సెల్ సమావేశం ప్రారంభ ఉపన్యాసంలో మేయర్ డాక్టర్ శిరీష భావోద్వేగంతో తిరుపతి నగర రూపురేఖలను మార్చేందుకు బలమైన పునాదులతో శ్రీకారం చుట్టాం.. మా ఐదు సంవత్సరాల పాలనలో తీసుకున్న నిర్ణయాలే తిరుపతి గ్రేటర్ నగరంగా మారడానికి అడుగులు పడుతున్నాయని.. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. నగరపాలక సంస్థ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో మేయర్ చివరి ప్రసంగం చేశారు. మేయర్ డాక్టర్ శిరీష తన ప్రారంభ ప్రసంగంలో ఆధ్యాత్మిక కేంద్రం శ్రీవారి పాదాల చెంత నెలకొన్న తిరుపతి నగరానికి ప్రజాప్రతినిధులుగా పనిచేయడం మనందరి అదృష్టం.. దాదాపు ఐదు లక్షల మంది తిరుపతి నగర ప్రజలలో మనకు మాత్రమే లభించిన అరుదైన గౌరవం. ఐదు సంవత్సరాల మన పాలనలో అనేక తీపి గుర్తులు, మరిచిపోలేని అనుభూతులు మన కళ్ళ ముందు మేదలాడుతున్నాయి. ఈ ప్రత్యేక కౌన్సిల్ సమావేశంలో వాటిని అందరూ నెమరువేసుకుందాం. ఈసమావేశాలు సాధారణ సమావేశాలకు భిన్నమైనవి. నేను ఒక్క విషయాన్ని ఆత్మవిశ్వాసంతో చెప్పగలను ఎన్ని పరిమితులు ఉన్నా మనల్ని ఎన్నుకున్న ప్రజల ముందు మేము మీ కార్పొరేటర్లు అని చెప్పగలిగే స్థాయిలో మన పనితీరు ఉన్నదని. ఈ కౌన్సిల్‌లో రాజకీయాలకు కొత్త అయిన నా లాంటి వాళ్ళు, విశేష అనుభవం ఉన్న పెద్దలు ఉన్నారు. చిన్నా పెద్దా అన్న బేధ భావం లేకుండా అందరూ కలిసి పనిచేశాము. మనం తీర్మానం చేసినట్లు గ్రేటర్ తిరుపతిగా మారితే మనకు చరిత్రలో ఎవరికి దక్కని మరో గౌరవం కూడా దక్కుతుంది. తిరుపతి నగర పాలక సంస్థకు మొదటి చివరి కార్పొరేటర్లు, మొదటి చివరి మేయర్‌గా నేను నిలిచిపోతాం ఎందుకంటే మున్సిపాలిటీకి ఎందరో చైర్మన్లుగా పనిచేశారు. కానీ నగర పాలక సంస్థ ఏర్పడిన తర్వాత మనదే మొదటి కౌన్సిల్.. గ్రేటర్‌గా మారితే గ్రేటర్ నగరం అవుతుంది.. అప్పుడు మన కౌన్సిల్ మొదటిది, చివరిది అవుతుంది మనం ఏమి చేశాము అంటే తిరుపతి నగర రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశాము. మన నగర పరిధిలో ఇప్పటివరకు పనిచేసిన కౌన్సిల్‌లు అంతర్గత అభివృద్ధి, ప్రజల రోజువారి అవసరాలపై దృష్టి పెడితే మనం తిరుపతి రూపురేఖలు మార్చే ప్రయత్నం చేశాము. తిరుపతి నగరంలో చిన్న రోడ్డు విస్తరణ చేయాలనే ఆలోచన కూడా



సాధ్యం కాని రోజులు నుంచి కీలకమైన కూడళ్లలో విస్తరణ పూర్తి చేయడం ద్వారా నగర పౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసాము. కోర్లగుంట సర్కిల్, గంగమ్మ గుడి సర్కిల్,బాలాజీ కాలనీ కూడలి, ఏం.ఆర్.పల్లి కూడలి వద్ద నిలుచుని ఇది మేము చేశామని గర్వంగా చెప్పుకునే విధంగా మనం అభివృద్ధి చేశాము. తిరుపతి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ రోడ్డుల నిర్మాణం ఒక సాహసం నేడు ఆ రోడ్లు తిరుపతి భవిష్యత్తుకు సూచికగా నిలబడుతున్నాయి. ఇంత అభివృద్ధి చేయగలిగాము అంటే నాటి శాసన సభ్యులు కరుణాకర్ రెడ్డి గారి సహకారం.. మన సహచర ఉపమేయర్‌గా పనిచేసిన అభినయ్ రెడ్డి ప్రతిపాదనలు కీలకమని చెప్పడం బాధ్యతగా భావిస్తున్నాను. వ్యక్తిగతంగా నేను అనేక సంవత్సరాల పాటు ఒక సాధారణ భక్తురాలిగా తిరుపతిలో గంగమ్మ ఆలయానికి వెళ్ళేదాన్ని దర్శనానికి, మొక్కులు తీర్చుకోవడానికి ఎంత ఇబ్బంది పడ్డానో ఒక భక్తురాలుగా నాకు తెలుసు. నేడు ఆలయ ప్రాంత డివిజన్ కార్పొరేటర్‌గా నగర మేయర్‌గా నాకు సంతృప్తి నిచ్చింది ఏమిటి అంటే నేడుఆలయం ఎంతో అభివృద్ధి చెందింది. ఆలయ పరిసర ప్రాంతాలు సౌకర్యంగా మారాయి. గంగమ్మ ఆలయ అభివృద్ధి మన హయాంలో కొత్త రూపు వచ్చింది.. కబడ్డీ పోటీలు, కచ్చీఫీ ఆడిటోరియం ఇలా మనం అభివృద్ధి పనులు చేయడం మనందరం సంతోషించే అంశం. క్లిష్ట సమయంలో కార్పొరేటర్లు ఆదర్శంగా నిలిచారు. కరోనా సమయంలో కుటుంబ సభ్యులు కూడా దహన క్రియలకు దూరంగా ఉండే భయానక పరిస్తితులలో మన కార్పొరేటర్లు చేసిన సాహసం దేశానికే ఆదర్శంగా నిలిచింది. సేవా కార్యక్రమాల నిర్వహణలో మన కార్పొరేటర్లు గొప్ప పాత్ర పోషించారు. వరదలు వచ్చిన సమయంలో ప్రజలకు అండగా నిలబడిన తీరు ప్రశంసనీయం. నన్ను మేయర్ గా ఈ స్తానంలో కూర్చోబెట్టిన తిరుపతి నగర ప్రజలకు , కార్పొరేటర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.. మీ అందరి సహకారం, ప్రేమ, అభిమానం ఎప్పటికీ మరిచిపోను.. రాజకీయాలకు నేను కొత్త అయినా మీరు నన్ను గౌరవించారు, సహకరించారు. అందుకే ఐదు సంవత్సరాల నా కాలాన్ని విజయవంతంగా పూర్తి చేయగలిగాను.. నేను మీకు ఏమి ఇవ్వకపోవచ్చు కానీ మేము మేయర్ గా ఎన్నుకున్న శిరీష పద్ధతిగా ఉన్నదని మీరు చెప్పుకునే విధంగా ఉన్నానని చెప్పగలను. కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, నగర కమిషనర్ మౌర్య , కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## పెరుమాళ్ళపల్లిలో క్లోరినేషన్



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని పెరుమాళ్ళపల్లి పంచాయతీలో క్లోరినేషన్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి ధనంజయ తెలిపారు. పంచాయతీలోని వాటర్ ట్యాంకులను శుభ్రపరచడానికి స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించినట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి తెలిపారు.

## గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ పంపిణీ

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండలం బాలిరెడ్డి పాళెం పీహెచ్‌సీ కేంద్రంలో శుక్రవారం ముందుస్తు గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ బాలికలకు వేయడం జరిగింది. సర్పంచ్ ఇన్నమాల రమణయ్య పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ తులసీదాస్ సమక్షంలో 14 ఏళు నిండిన బాలికలకు ముందు జాగ్రత్తగా క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యులు కమలశ్రీ, పుష్పలత, ఏఎన్‌ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.



## శాంతారాంకు జన్మదినం శుభాకాంక్షలు : కోట చంద్రశేఖర్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి అర్ధనారీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆయనను తిరుమల పద్మావతి అతిధి గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు వినుకొండ ధనంజయ, వినుకొండ ఆనంద్, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా పుష్పయాగం పూజలు

**వాకాడు మేజర్‌న్యూస్:** వాకాడు మండల కేంద్రమైన వాకాడులోని శ్రీ ఆనందసాయినిలయంలో శుక్రవారం వైభవంగా పుష్పయాగం పూజలు నిర్వహించారు. ఆనందసాయినిలయం ధర్మకర్త కలికి విజయలక్ష్మీ ఆధ్వర్యంలో కామ్యాపురం దత్త పీఠాధిపతి అలఘానందభారతి స్వామి గత వారం రోజులుగా ఆలయంలో సప్తాహ ప్రవచనాలు, గీతా పారాయణం, తత్వభోధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో చివరి రోజు పుష్పయాగంతోపాటు దీపోత్సవం, అన్న ప్రసాద వితరణ, విశేష పూజా కార్యక్రమాలు చేశారు.



## ఎమ్మెల్యే చే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం మండలంలోని నలుగురు లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గంగాధర నెల్లూరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నలుగురు లబ్ధిదారులకు మూడు లక్షల 86 వేల 383 రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి అధ్యక్షుడు మోహన్ మురళి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఉపాధి వేతన దారులకు అవగాహన

**బంగారుపాలెం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని సంక్రాంతి పల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంను విబిజి రామ్ జిగా పేరు మార్చడం జరిగినది. దీనిపై ఉపాధి వేతన దారులకు అవగాహన కార్యక్రమం క్షేత్రస్థాయిలో ఫీడర్ ఛానెల్‌వర్క్ దగ్గర ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి అధనపు పథక సంచాలకులు మల్లికార్జున జిల్లానీటి యాజమాన్య సంస్థ నుండి రావడం జరిగింది. ఉపాధి (విబి జిరామ్‌జి)సిబ్బందికి కొన్ని హెచ్చరికలు చేశారు. ప్రతి పంచాయతీ నందు జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సీజన్ నందు అందరికీ పని కల్పించాలని, దీనిపై అధికారులు కూలీలచే ప్రతిజ్ఞ చేయించారు. 100 రోజుల నుండి 125 రోజుల వరకు కేంద్ర ప్రభుత్వం (విబిజి రామ్‌జి)లో పెంచింది.పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కేంద్ర ప్రభుత్వం 60% వేతనాలు 40% మెటీరియల్ రూపంలో మనకు బడ్జెట్ కేటాయించారని, కావున అందరూ (విబిజిరామ్‌జి) ఈ పథకాన్ని రైతులు, ఉపాధి వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కూలీలు, అధికారులు, మండల ఏపీవో దినకర్ పాల్గొన్నారు.





# మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..

**34 లక్షల రూపాయలతో సిసి రోడ్లు 5 లక్షల మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ జిల్లా పార్టీ అధ్యక్షుడు షణ్ముగం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 47 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ**

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** ఎస్ఆర్ పురం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు శుక్రవారం ఎస్ఆర్ పురం మండలం రామకృష్ణాపురం గ్రామంలో సుమారు 24 లక్షల రూపాయల నిధులతో వేసిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు అలాగే ఒడ్డుపల్లి వద్ద ఐదు లక్షల రూపాయల మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు అలాగే చేకూరీ వారి ఇండ్లు గ్రామంలో సుమారు పది లక్షల రూపాయల సిమెంట్ రోడ్డును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షణ్ముగం ప్రారంభించారు... అనంతరం



వేణుగోపాలపురం పంచాయతీ చిన్న భాపనపల్లి గ్రామంలో సిమెంట్ రోడ్డు ప్రారంభించారు అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు ప్రజల వద్ద అర్జీలు స్వీకరించారు అనంతరం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో 47 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు కటికపల్లి మాజీ ఎంపీటీసీ వేమన నాయుడు గత కొంతకాలంగా అనారోగ్యానికి గురయ్యారు ఇది తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షణ్ముగం వేమన నాయుడు ఇంటికి వెళ్లి పరామర్శించారు... ఈ కార్యక్రమంలో ఎస్ ఆర్ పురం మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు సహకార సంఘ చైర్మన్ నిరంజన్ రెడ్డి, ఎంపీడీవో వనజ, జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు భాస్కర్ నాయుడు నియోజకవర్గం వెదురు మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం సిసి రోడ్డు



కాంట్రాక్టర్ లు పైనేని బాలాజీ, ధనుంజయ నాయుడు వాటర్ ప్లాంట్ కాంట్రాక్టర్ రాకేష్ , టిడిపి నాయకులు రామిరెడ్డి, మాధవరెడ్డి అన్నామలై రెడ్డి మార్కొండ రెడ్డి కృష్ణ యాదవ్ నాగిరెడ్డి సుధాకర్ రెడ్డి ఇబ్రాయిల్ పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్, చార్లెస్,టిడిపి మాజీ యువత అధ్యక్షుడు చంద్రబాబు రెడ్డి జీవన్ రెడ్డి మాజీ సర్పంచ్ కుప్పయ్య, జయరాజ్ గజేంద్ర, త్యాగరాజు నాయుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కవయిత్రి మొల్ల జయంతిని రాష్ట్ర పర్వదినంగా పరిగణించిన ప్రభుత్వం

**కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**చిత్తూరు ప్రతినిధి మేజర్ న్యూస్.** తొలి తెలుగు కవయిత్రి ఆతుకూరి మొల్ల జయంతిని, మొదటి సారిగా.., మార్చి 13న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పర్వదినంగా..,అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం తెలుగు జాతికే గర్వకారణమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రుల కృషికి, ముఖ్యంగా ఆతుకూరి మొల్లమాంబకు ఘనమైన గుర్తింపు లభించిందన్నారు. రామాయణాన్ని తెలుగులో రచించిన మొల్లమాంబకు నివాళిగా, ఆమె జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించిన కూటమి ప్రభుత్వానికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మొల్లమాంబ రచించిన 'మొల్ల రామాయణం' ప్రపంచ ప్రసిద్ధి



చెందిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు శుక్రవారం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించారు. 2023లో జీవో నంబర్ 99 విడుదల విషయాన్ని గుర్తు చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.., కుమ్మరి సామాజిక వర్గానికి చెందిన మొల్ల తొలి తెలుగు శూద్ర కవయిత్రిగా.., ఆది కవయిత్రిగా కూటమి ప్రభుత్వం కొనియాడుతూ, తెలుగు సాహిత్యంలో మహిళా రచయిత్రి మొల్ల కృషికి గుర్తింపునిస్తూ..., ఆమె జయంతిని రాష్ట్ర పర్వదినంగా జరపాలని పరిగణించడం, ఆమెకిచ్చే ఘనమైన నివాళి అని కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధిని కొనియాడారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

# పోలీస్ ప్రధాన కార్యాలయంలో కవయిత్రి మొల్ల జయంతి వేడుకలు

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రముఖ కవయిత్రి మొల్ల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొల్ల కవయిత్రి చిత్రపటానికి అదనపు ఎస్పీ వెంకట్రావు (పరిపాలన) పూలమాలలు అర్పించి, పుష్పగుచ్ఛాలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గ మాట్లాడుతూ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల) 16వ శతాబ్దంలో కడప జిల్లా, గోపవరం గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. మొదటి మహిళా కవయిత్రిగా స్వతంత్ర రచనలకు దారితీశారు అన్నారు. కవయిత్రి మొల్లగారు మొల్ల రామాయణం ను సులభమైన పదాలలో రాసి, అందరికీ అర్థమయ్యే విధంగా తెలుగులో అందించారు. ఆమె రచన ప్రజల మధ్య ప్రఖ్యాతి పొందింది. రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి మహిళా కవయిత్రిగా ఆమె పేరు శాశ్వతమైందనీ పేర్కొన్నారు. ఏ రకమైన ఆధారణ లేకుండా, కేవలం భక్తి, సాహిత్య ప్రవాహంతో చేసిన ఆమె కృషి నేటి తరానికి, ముఖ్యంగా మహిళా సాధికారతకు, గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని అదనపు ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ రావు డిఎస్పీ డి.సి.ఆర్.బి, విక్రం సి.ఐ ఎస్బీ, రవీంద్రనాథ్ సి.ఐ డి.సి.ఆర్.బి, ఏ.ఓ సురేష్ కుమార్ , ఎస్.ఐ లు డి.పి.ఓ సిబ్బంది పాల్గొన్నారు.




## అక్రమ బాణాసంచా తయారీ నిందితులు అరెస్ట్ ..

**ముడి సరుకులు టపాసులు స్వాధీనం. చేసుకున్న పోలీసులు..**

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్** తిరుపతి జిల్లా తడ మండలం అక్కంపేట గ్రామ పరిధిలో అక్రమంగా బాణాసంచా తయారు చేస్తున్న నిందితులను తడ ఎస్సై కొండప్ప నాయుడు అరెస్టు చేసి వారి వద్ద నుండి బాణాసంచా తయారీకి ఉపయోగించు ముడి సరుకులను, కొన్ని టపాసులను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సూళ్లూరుపేట సర్కిల్ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నాయుడుపేట డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ తడ మండలం అక్కంపేట గ్రామ పరిధిలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రియదర్శని కాలేజి వెనుక వైపు తన పొలములో ఎటువంటి అనుమతులు లేకుండా మూడు షెడ్లను నిర్మించి అందులో బాణాసంచి తయారీ చేస్తుండడంతో సమాచారం మేరకు అరెస్టు చేయడం జరిగిందని, అన్నారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలో ఆపరేషన్ వజ్రప్రహార్ పేరుతో ఫిబ్రవరి 21 నుండి మార్చి 20 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం



జరుగుతుందని, పాత గంజాయి నిందితులను, వాళ్ల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలను అమ్మినా, కొన్నా, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈయన వెంట సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి కృష్ణ, ఎస్ఐ కొండప్ప నాయుడు పాల్గొన్నారు.



## శివయ్య సేవలో న్యూఢిల్లీ లెఫ్ట్ నెట్ జనరల్ వి భువన కృష్ణన్

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు లెఫ్ట్ నెంట్ జనరల్ వి భువన కృష్ణన్, ఇండియన్ ఆర్మీ, న్యూఢిల్లీ కుటుంబ సమేతంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనానికి విచ్చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బికె వెంకటేశులు సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాల దర్శనం, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వెంకటేశులు, ఏఈఓ మోహన్, ఏపీఆర్ఓ రవి పాల్గొన్నారు.

## ఆడబిడ్డల ఆరోగ్యమే.. సమాజానికి పునాది..

**సూళ్లూరుపేట ' మేజర్, న్యూస్** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రంలో సిహెచ్. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన హెచ్, పి, వి. వ్యాక్సిన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయ శ్రీ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజక వర్గంలోని ఆడబిడ్డల తల్లి తండ్రులు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని 14 - 15 వయస్సు ఉన్న ప్రతి ఆడబిడ్డకి క్యాన్సర్ వ్యాక్సిన్ వేయించాలని తల్లి తండ్రులకు విజ్ఞప్తి చేశారు. క్యాన్సర్ మహామ్మారి బారీ నుండి వారి భావిష్యత్తును కాపాడున్న దే ప్రభుత్వ యొక్క లక్ష్యం అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రత్యేకంగా ఆడపిల్లల భవిషత్ పై ప్రత్యేక ద్రుష్టి సారిస్తుందని అన్నారు. ఆడపిల్లలు ఆరోగ్యమే సమాజానికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తిరుమూరు సుదాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఎయంసి ఛైర్మెన్ , పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, సూళ్లూరుపేట రైతు సహకార సంఘం ఛైర్మెన్ ఏ.జి ' కిషోర్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రూ.30వేల కోట్లతో గ్లోబల్ ఉద్యాన హబ్‌గా రాయలసీమ జిల్లాల అభివృద్ధి

**కూటమి రైతు పక్షపాతి ప్రభుత్వం**

**అన్నదాత సుఖీభవ మూడో విడత కార్యక్రమంలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

**38,368 రైతులకు రూ. 21.71 కోట్ల చెక్కు పంపిణి**



**పలమనేరు మేజర్‌న్యూస్:** దేశానికి అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉంటేనే అందరం సంతోషంగా సుభిక్షంగా అన్నదాత సుఖీభవ ద్వారా ప్రభుత్వం వారిని ఆదుకునే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. గంగవరం మండలంలోని ఎంపీడీఓ కార్యాలయఆవరణలో శుక్రవారం పీఎం కిసాన్ – అన్నదాత సుఖీభవ మూడో విడత నేతల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రైతులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సాగు భూమి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి అన్నదాత సుఖీభవ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం 14000 పీఎం కిసాన్ లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా 6000 కలిపి ఏడాదికి 20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రెండు విడతలలో రైతులకు ఈ నిధులను జమ చేయడం జరిగిందని మూడో విడతలో భాగంగా నియోజకవర్గం లోని 38,368 మంది రైతులకు 21.71 కోట్లను జమ చేస్తుండడం ఆనందదాయకమన్నారు. రాయలసీమ, ప్రకాశం జిల్లాలను గ్లోబల్ ఉద్యానహబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో రాయలసీమ హార్టికల్చర్ ఇంటిగ్రేటెడ్ పథకం కింద 30వేల కోట్లతో అభివృద్ధి చేయనున్నామని వివరించారు. దీంతో ఈ ప్రాంతంలో ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని ఎనిమిది లక్షల నుంచి 14 లక్షల హెక్టార్లకు రాబోయే మూడేళ్లలో సంవత్సరానికి రెండు లక్షల హెక్టార్ల చొప్పున పెంచడమే గాక ఉద్యాన పంటల ఉత్పత్తిని 2.21 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 4.25 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచడం వల్ల రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఇక కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అన్ని కార్యక్రమాలను అమలు చేయడమే గాక 90 శాతం సబ్సిడీపై బిందు సేద్యం పరికరాలను ఉద్యాన రైతులకు రాయితీలు, ప్రకృతి వ్యవసాయానికి ప్రోత్సాహకం, వ్యవసాయ యాంత్రీకరణ, పాడి రైతులకు ప్రోత్సాహం, పంటల సాగులో ఏఐ డిజిటల్ సేవలు వంటి కార్యక్రమాలతో రైతులను అన్ని విధాల ఆదుకునేందుకు చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. వీటితోపాటు రైతులకు రవాణా మరియు మార్కెటింగ్ సౌకర్యాలను కల్పించి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సాగుకు అవసరమైన అన్ని అవకాశాలను కల్పిస్తున్నట్లు వివరించారు. రాబోవు రోజుల్లో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటిని పూర్తిస్థాయిలో 100కు 100శాతం అమలు చేసి తీరుతామన్నారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల పట్ల పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలు వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో గంగవరం, బైరెడ్డిపల్లి, పలమనేరు, పెద్దపంజాణి, మండలాల ఏవోలు రబీభా, గీతా, సంధ్య, హేమలత, పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ జిల్లాఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మండల నాయకులు సోమశేఖర్ గౌడ్,ప్రతాపరెడ్డి, ప్రసాద్ నాయుడు, బత్తిగౌడు, వెంకట ముని రెడ్డి, నాగరాజు, ఆర్.బి.సి కుట్టి, హరి బాబు, రవి, దీపికా కృష్ణమూర్తి, సురేష్, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.



## దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ పరికరాల శిబిరం

**చిన్నగొట్టిగల్లు, మేజర్‌న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఈనెల 15వ తేదీన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ పరికరాల గుర్తింపు శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గిడ్డయ్య తెలిపారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో కాన్పూర్‌కు చెందిన ఏఎల్ఐఎంసీఓ సంస్థ ఈ శిబిరాన్ని నిర్వహిస్తోంది. అవసరమైన పత్రాలతో యర్రావారిపాలెం, చిన్నగొట్టిగల్లు మండలలకు చెందిన అర్హులైన దివ్యాంగులు, వయోవృద్ధులు హాజరై అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఎంపికైన వారికి అప్పటికప్పుడే సహాయ పరికరాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

## నాయనూరులో పర్యటించిన కేంద్ర బృందం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మండల పరిధిలోని నాయనూరు గ్రామ పంచాయతీ ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర బృందం పర్యటించారు. నానాజీ దేశ్ముఖ్ పంచాయతీ పురస్కార్ నేషనల్ పంచాయతీ అవార్డ్స్ దీపేంద్ర కుమార్, డా. జావేద్ అహ్మద్ వారు వ్యవసాయ పంటలు స్థానిక ప్రజలు చేస్తున్న పంటలను స్టాల్ పెట్టి వారికి అవగాహన కల్పించారు.గ్రామ సభలో పంచాయతీలో చేస్తున్న అభివృద్ధి, సామాజిక సంక్షేమ కార్యక్రమం గురించి చెప్పడం జరిగిందని మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ పేర్కొన్నారు. నాయనూరు గ్రామపంచాయతీ భారత దేశంలో ఉత్తమ పంచాయతీకి ప్రతిపాదనలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, జిల్లా అధికార ప్రతినిధి సాంబశివం, ఎంపీడీవో వెంకటేశ్వర్లు,క్లస్టర్ ఇంచార్జ్ హైదర్‌వల్లి, రవికుమార్, శైలహరి, పార్టీ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి, శివకుమార్, ఎల్లప్ప పాల్గొన్నారు.





## మేనకూరు సేజ్ ఇన్త్రా కంపెనీలో విషాదం చోటుచేసుకుంది

**కంపెనీలో పనిచేస్తున్న రాజ్ కుమార్ కార్మికుడు మృతి**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం మేనకూరు సేజ్ ప్రాంతంలో ఉన్న ఇన్త్రా కంపెనీలో విషాద ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం కంపెనీలో పనిచేస్తున్న రాజ్‌కుమార్ (32) అనే కార్మికుడు పనిడ్యూటీలో ఉండగానే జరిగిన ప్రమాదంలో మృతి చెందినట్లు సమాచారం...శుక్రవారం పనులు నిర్వహిస్తున్న సమయంలో అకస్మాత్తుగా ప్రమాదం సంభవించడంతో రాజ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని సహచర తోటి కార్మికులు తెలిపారు. వెంటనే తోటి కార్మికుడు రాజ్‌కుమార్‌ను ఆసుపత్రికి తరలించినప్పటికీ చికిత్స పొందుతూ ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనతో సహచర తోటి కార్మికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు..ప్రమాదానికి కారణాలు ఏమిటన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది.. మేనకూరు సేజ్ ప్రాంతంలో ఉన్న కంపెనీలలో భద్రతా చర్యలు సరిగా అమలు చేస్తున్నారా.. లేదా అనే అంశంపై కార్మికులు సందేహాలు వ్యక్తం చేస్తూ భయభ్రాంతులకు గురవుతున్నారు.



# 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మండలంలో నిర్వహించనున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.ఈ పరీక్షలు మార్చి16, 2026 నుంచి ఏప్రిల్ 1,2026 వరకు నిర్వహించబడతాయి. మండలంలోని 8 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 1493 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. కేంద్రాల వారీగా విద్యార్థుల వివరాలు ఇలా జడ్పీహెచ్ఎస్, పెంగరగుంట–221 జడ్పీహెచ్ఎస్, కొలమాసనపల్లి -213, జడ్పీహెచ్ఎస్, ఉర్దూ పలమనేరు-141, జి హెచ్ ఎస్, పలమనేరు -223, జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పలమనేరు- 197 ఎలెనా బెట్టిని ఈ.ఎం స్కూల్ -180 ఓ ఎల్ ఎల్ ఈ.ఎం స్కూల్ -170 వాణి విద్యాశ్రమం ఈ.ఎం స్కూల్–149 మంది. పరీక్షా కేంద్రాల్లో తాగునీరు విద్యుత్ దస్తులు టాయిలెట్ వంటి ఏర్పాట్లు చేశారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది ఇన్విజిలేటర్స్ పోలీసు భద్రత ఫ్లైయింగ్ స్క్వాడ్లు సిట్టింగ్ స్కోడ్ చీఫ్ సూపరెండెంట్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఆరోగ్య సిబ్బందిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అందరూ సహకరించాలని ఎంఈఓ లీలారాణి, ఎంఈఓ 1 బాలసుందరంకోరారు.



## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. నిర్వహించిన ప్రత్యేక నమాజులో ఆయన పాల్గొన్నారు. అల్లా దయతో అందరూ కలిసి మెలిసి ఆనందంగా ఉండాలని కోరుకున్నారు. ఇలా ఉండగా నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున మైనారిటీ సోదరులు ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆయన్ను ఆత్మీయంగా కలసి సన్మానించారు. అనంతరం నియోజక వర్గంలోని ముస్లిం సోదర సోదరీమణులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో పలువురు ముస్లిం మత పెద్దలతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనారిటీ భవనానికి చర్యలు చేపట్టండి

**ప్రభుత్వం తరపున ముస్లింలకు అందాల్సిన పథకాలన్నీ వారికి అందిస్తాం... జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** మైనార్టీ భవనాన్ని నిర్మించడానికి స్థల



సేకరణ కార్యక్రమం వేగవంతం చేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుంది అని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా జిల్లా యంత్రాంగం తరపున ఇఫ్తార్ విందును మైనార్టీ సోదరులకు శుక్రవారం చిత్తూరు, మిట్టూరు నందు గల ఉర్దూ షాదీ మందిర్ నందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, మాజీ నగర మేయర్ అముద,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి చిన్నా రెడ్డి, ఈడీ మైనారిటీ ఆర్థిక సంస్థ హరినాథ్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు, సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తుగా ముస్లింసోదర సోదరీమణులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు అన్నారు. మత గురువులు, ముస్లిం సోదర సోదరీమణుల సమక్షంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించామన్నారు. ముస్లింలకు ఎటువంటి సమస్యలున్నా జిల్లా కలెక్టరేట్ నందు ఫిర్యాదు చేసినట్లయితే వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. చిత్తూరు పట్టణంలో ముస్లిం ప్రజలకు షాది ఖాన్ భవనాన్ని నిర్మించడానికి స్థల సేకరణ కార్యక్రమం అమలులో భాగంగా త్వరలో కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే సహకారం తీసుకొని కార్యక్రమాలు చేపడతామని వివరించారు. చిత్తూరు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముస్లిం సోదరులకు అందాల్సిన పథకాలన్నీ అందించేలా, గత 25 రోజులుగా రాష్ట్రంలోని ప్రజలు అందరూ బాగుండాలని ప్రార్థించానని, ముస్లిం ప్రజలందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.